PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 141 | 06 ఆదివారం, సెప్టెంబర్2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసుల్లో

# వేగంగా విచారణ...

- పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
- ఎస్సీ, ఎస్టీల ఆర్థిక సాధికారతకు సమగ్ర కార్యాచరణ
- ఏజెన్సీ ప్రాంతాల్లో అవకాశాలు కాదు... అవగాహన లేకే వెనుకబాటుతనం
- ఎస్సీ, ఎస్టీ హైపవర్ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, సెప్టెంబర్ 05 ( ప్రజాసీమ):**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి విచారణ వేగంగా జరిపి నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా కోర్టుల్లో పరిష్కరించేలా చూడాలని, ప్రత్యేక సెషన్ కోర్టులు, స్పెషల్ కోర్టుల్లో కేసులను రేషనలైజ్ చేసి పరిష్కరించాలని సీఎం సూచించారు. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా, తప్పు చేసిన వారికి శిక్షపడేలా వ్యవస్థ పనిచేయాలని స్పష్టం చేశారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు, సంక్షేమంపై రాష్ట్రస్థాయి అత్యున్నత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీల రక్షణ, సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత, వైద్యారోగ్యం తదితర అంశాలపై సీఎం కీలక సూచనలు చేశారు. గుంటూరు, అనంతపురం, తూర్పుగోదావరి, ప్రకాశం జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాలకు సంబంధించి ఎక్కువ కేసులు నమోదైన అంశంపై ప్రత్యేకంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. కేసుల సంఖ్యతో పాటు వాటి స్వభావం, కారణాలు, పరిష్కారానికి పడుతున్న సమయం వంటి అంశాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. కేసుల పరిష్కారం వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాధితులకు అందుతున్న పరిహారం సద్వినియోగం అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరిహారంతో పాటు హౌసింగ్ వంటి ఇతర ప్రయోజనాలను కూడా బాధితులకు త్వరితగతిన అందించాలని సూచించారు. ...మిగతా 2 లో...



## రేవంత్ రెడ్డి ఇంటికి ఒక న్యాయం.. ప్రజలకు మరో న్యాయమా?: రఘునందన్ రావు

- సింఫనీ పార్క్ హోమ్స్ కాలనీలో 22ఏ బాధితుల సమావేశం
- 12 ఏళ్ల కిందటి కాలనీని 22ఏ లో చేర్చారన్న రఘునందన్ రావు
- ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలని డిమాండ్

రూపాయి రూపాయి కూడబెట్టుకుని నిర్మించుకున్న ఇళ్లను రాత్రికి రాత్రి 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ దారుణ నిర్ణయమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు.పటాన్‌చెరు నియోజకవర్గంలోని సింఫనీ పార్క్ హోమ్స్ కాలనీలో 22ఏ భూముల సమస్యపై ఏర్పాటు చేసిన సమా వేశానికి ఆయన హాజరయ్యారు. అన్ని ప్రభుత్వ శాఖల అనుమతులతో 55 ఎకరాల్లో 1,500 ఇళ్ల నిర్మాణం జరిగి 12 ఏళ్లు గడుస్తోందని... ఇప్పుడు ఉన్నట్టుండి ఆ ఇళ్లను నిషేధిత జాబి తాలో పెట్టడంపై కాలనీవాసులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు. బాధితుల పక్షాన పోరాడతానని హామీ ఇచ్చారు.

...మిగతా 2 లో...



## లక్కీ లాటరీ సీఎం రేవంత్‌ను కూల్చే రోజులు త్వరలోనే ఉన్నాయి: కేటీఆర్

- రేవంత్ ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అన్న కేటీఆర్
- 420 మోసాలకు గాను రేవంత్ 420 సార్లు రాజీనామా చేయాలని డిమాండ్
- మంత్రులు కమీషన్ల కోసం కొట్టుకుంటున్నారని ఆరోపణ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ యువతకు స్కిల్ లేదనడానికి రేవంత్ రెడ్డికి ఏ అర్హత ఉందని, ఆయన స్వయంగా ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేసిన మోసాలపై బీఆర్ఎస్ నిర్వహించిన 'యువభేరి' సభలో పాల్గొన్న కేటీఆర్, కేవలం లక్కీ లాటరీ తగలడం వల్లే రేవంత్ సీఎం అయ్యారని ఎద్దేవా చేశారు.

...మిగతా 2 లో...

## కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

- వెయ్యి రోజులుగా సభకు రాకుండా జీతం తీసుకుంటున్నారని ఆరోపణ
- కేసీఆర్ వైఖరికి నిరసనగా 6న ఇందిరా పార్క్ వద్ద కాంగ్రెస్ మహా ధర్నా
- ధర్నాలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనను వివరిస్తామన్న మంత్రులు
- సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.



ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలు నిర్వర్తించని వ్యక్తి ఆ పదవిలో కొనసాగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ధర్నాకు సంబంధించిన సన్నాహక సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రానికి వందేళ్ల నష్టం వాటిల్లిందని విమర్శించారు. ప్రతిపక్ష నేతగా ఆయన పూర్తిగా విఫలమయ్యారు" అని ఆరోపించారు.కేసీఆర్ వైఖరిని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికే ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇదే వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని ఆయన తెలిపారు. ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

# నేపాల్ వరదలు:

## మృతుల సంఖ్య 1,344కు పెరిగింది

-వరద ప్రభావిత జిల్లాల నుండి మరిన్ని మృతదేహాలు లభ్యం కావడంతో మృతుల సంఖ్య 1,344కు పెరిగింది.
-రసువా మరియు నువాకోట్‌లలో 600 మందికి పైగా పిల్లలతో సహా సుమారు 4,898 మంది గల్లంతయ్యారు.
-లభ్యమైన మృతులలో 758 మంది పెద్దలు, 85 మంది పిల్లలు ఉన్నారు. అలాగే, ఎక్కువ కాలం వాతావరణానికి గురికావడం మరియు శిథిలాల కారణంగా అసంపూర్ణంగా ఉన్న 501 మృతదేహాలు/శరీర భాగాలు కూడా లభించాయి.
-ఆగస్టు 26న నేపాల్-టిబెట్ సరిహద్దు సమీపంలో మంచు-రాళ్ల హిమపాతం కారణంగా ఆకస్మిక వరదలు సంభవించాయి.
-భోటేకోశి నది వరద నీటిని దిగువకు తీసుకువెళుతూ, ఇళ్లు, వాహనాలు, రోడ్లు, వంతెనలను ధ్వంసం చేయడంతో పాటు జలవిద్యుత్ ప్రాజెక్టులకు నష్టం కలిగించింది.
-చిత్వాన్‌లో అత్యధికంగా సుమారు 360 మృతదేహాలు లభ్యమయ్యాయి.
-డీఎన్ఏ సేకరణ మరియు ఇతర అవసరమైన ప్రక్రియల తర్వాత సుమారు 1,030 మృతదేహాలను తాత్కాలికంగా ఖననం చేశారు.
-ఇప్పటివరకు 13,000 మందికి పైగా ప్రజలను రక్షించారు.
-నేపాల్ సైన్యం నేతృత్వంలోని బృందాలు ప్రధాన నదులను పర్యవేక్షిస్తూ 11వ రోజు కూడా గాలింపు, సహాయక చర్యలను కొనసాగించాయి.
-జలవిద్యుత్ సొరంగాలలో వందలాది మంది కార్మికులు చిక్కుకుపోయినట్లు భావిస్తున్నారు; భారత్, చైనాల సహాయంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.
-శుక్రవారం త్రిశూలి 3ఏ జలవిద్యుత్ ప్రాజెక్టులోని ఒక సొరంగం నుండి ఇద్దరు వ్యక్తులను సజీవంగా రక్షించారు.
-ప్రభావిత ప్రాంతాలకు భారీ సహాయక పరికరాలు చేరుకునేందుకు వీలుగా, భారత సొరంగ సహాయక బృందం చిలిమే సొరంగం లోపల ఒక తాత్కాలిక మార్గాన్ని ఏర్పాటు చేసింది.
-ఈ విపత్తులో చైనాలో కనీసం 21 మంది మరణించగా, టిబెట్‌లో 500 మందికి పైగా ఇప్పటికీ గల్లంతయ్యారని సమాచారం.

## కేసీఆర్ కు పట్టిన గతే రేవంత్‌కూ పడుతుంది:

- 22ఏ నిషేధిత భూముల జాబితాపై రాంచందర్ రావు విమర్శలు
- ధరణి పేరుతో ప్రజలను పీడించిన కేసీఆర్ ప్రభుత్వం ఓటమిపాలైందని ఆరోపణ
- రేవంత్ కూడా అదే బాటలో పయనిస్తూ తన గోతిని తానే తవ్వుకుంటున్నారని వ్యాఖ్య



సామాన్యుల ఆస్తులు, రైతుల పొలాలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం భూదందా సాగిస్తోందని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విమర్శించారు. 22ఏ నిషిద్ధ జాబితా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల సొంత భూములను లాక్కునేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నాయకత్వంలో ఈరోజు జరిగిన మహాధర్నాకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల భూములపై పడ్డ ఏ పాలకుడు చరిత్రలో బాగుపడలేదని హెచ్చరించారు. ...మిగతా 2 లో...

## సమస్యలు గాలికొదిలేసి దేనికి ఈ సంబరాలు?: రేవంత్ సర్కార్‌పై

# హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం...

- వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- సమస్యలను గాలికొదిలేసి వేడుకలు జరుపుకుంటున్నారంటూ హరీశ్ విమర్శ
- ప్రభుత్వం కుంభకోణాలమయం అయిందని ఆరోపణ

కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన వేడుకలను జరుపుకోవడంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ముఖం పెట్టుకుని సంబరాలు చేసుకుంటోందని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల తీరు 'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే' అన్న చందంగా తయారైందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాగిస్తున్న పరిపాలనా విధానాన్ని, ఆయన పనితీరును ప్రజలు తీవ్రంగా అసహ్యించుకుంటున్నారని మండిపడ్డారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కుంభకోణాలమయంగా మారిపోయిందని హరీశ్ రావు ఆరోపించారు. హామీలు నెరవేర్చడంలో విఫలమైన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని తాము డిమాండ్ చేస్తుంటే, బాధ్యతారాహిత్యంగా కేసీఆర్ రాజీనామా చేయాలనడం విడ్డూరంగా ఉందన్నారు. రాజీనామా చేయాల్సింది కేసీఆర్ కాదని, ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డేనని తేల్చిచెప్పారు. విద్యార్థులు, నిరుద్యోగుల ఆవేదన, జీఓ 97 రద్దు, రైతాంగానికి నమ్మకమైన ఉచిత విద్యుత్ సరఫరా వంటి కీలక ప్రజా సమస్యలే ఎజెండాగా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ గళమెత్తుతుందని తెలిపారు. సభలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టేందుకు అధినేత కేసీఆర్ బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో పూర్తి దిశానిర్దేశం చేస్తారని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# యూపీలో మసీదు కూల్చివేత..

## తెల్లవారుజామున చర్యపై అసదుద్దీన్ ఒవైసీ, అఖిలేశ్ ఫైర్

- యూపీలోని సహారన్‌పూర్‌లో అక్రమ నిర్మాణమంటూ మసీదు కూల్చివేత
- తెల్లవారుజామున ఐదు గంటలకే చర్యలు చేపట్టడంపై చెలరేగిన వివాదం
- యోగి ప్రభుత్వ తీరుపై ఒవైసీ, ఎస్పీ చీఫ్ అఖిలేశ్ తీవ్ర విమర్శలు
- హైకోర్టుకు వెళ్లకుండా అడ్డుకునేందుకే ఈ చర్యలని ప్రతిపక్షాల ఆరోపణ
- ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నామన్న అధికారులు, శాంతికి విజ్ఞప్తి

ఉత్తరప్రదేశ్‌లోని సహారన్‌పూర్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న మసీదును అధికారులు కూల్చివేయడం రాజకీయ ప్రకంపనలకు దారితీసింది. శనివారం తెల్లవారుజామున ఐదు గంటలకు ఈ చర్య చేపట్టడంపై మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యోగి ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించిందని వారు ఆరోపించారు. ...మిగతా 2 లో...

# ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసుల్లో వేగంగా విచారణ...

మొదటిపేజీ తరువాయి

### ఎప్పటికప్పుడు జిల్లా, డివిజన్ స్థాయి సమావేశాలు

జిల్లా స్థాయిలో నిర్వహించాల్సిన సమావేశాలు ఇంకా 131 పెండింగ్‌లో ఉండటంపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై జిల్లా కలెక్టర్లు తప్పనిసరిగా ఈ సమావేశాలను నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులను ఐఐటీ, ఐఐఎం వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందే స్థాయికి తీర్చిదిద్దాలని సూచించారు. రాష్ట్రంలో 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు చదువుతున్న హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చడం వల్ల మరింత ప్రయోజనం కలిగే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్రంలోని విద్యాసంస్థల నుంచి కనీసం 5 నుంచి 10 శాతం మంది విద్యార్థులు ఉన్నత స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందేలా నాణ్యమైన విద్య అందించడంపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇటువంటి మంచి అంశంపైనా కొన్ని పార్టీలు వివాదం సృష్టిస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకుని ప్రగతి సాధించకూడదన్న ఉద్దేశంతోనే వారు ఈ అంశాన్ని వివాదం చేస్తున్నారని ముఖ్యమంత్రి విమర్శించారు.

### ఫైనాన్స్ కార్పొరేషన్‌తో ఉపాధి కార్యక్రమాలు

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోందని సంక్షేమ పథకాలలో లీకేజీలు లేకుండా చూస్తూ ఆయా నియోజకవర్గాన్ని ఓ మోడల్ గా అభివృద్ధి చేసేలా అంతా సమిష్టిగా పనిచేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. పీ4, ఎంబీకే 10-20 వంటి కార్యక్రమాలను సమర్థంగా వినియోగించుకుంటే ఎస్సీ, ఎస్టీల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయన్నారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతిపై ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఎస్సీ, ఎస్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కాఫీ వంటి వాణిజ్య పంటలు, అటవీ ఉత్పత్తుల ద్వారా గిరిజనుల ఆదాయాలను పెంచే అవకాశాలను వినియోగించుకోవాలని వివరించారు. ఏజెన్సీ ప్రాంతంలో అవకాశాలు లేక కాదు.. అవగాహన లేక మాత్రమే వెనుకబాటుతనం ఉంటోందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అందుబాటులో ఉన్న అవకాశాలపై ప్రజల్లో అవగాహన కల్పించి, వాటిని ఆదాయ వనరులుగా మార్చేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి అన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల హాస్టళ్లలో నెట్‌జీరో విధానాన్ని అమలు చేయాలని... విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, మౌలిక వసతులపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ యువత నైపుణ్యంపై దృష్టి పెట్టి స్థానికంగా ఉద్యోగాలతోపాటు విదేశాల్లోనూ అవకాశాలు దక్కించుకునేలా ప్రయత్నిస్తామన్నారు. గత పాలనలో ఎస్సీఎస్టీ కార్పోరేషన్లను నిర్వీర్యం చేశారని కూటమి ప్రభుత్వం వచ్చాకే వాటిని పునరుద్ధరించామని వివరించారు.

### ఫిర్యాదులపై తక్షణ స్పందన

ఎస్సీ,ఎస్టీ హాస్టళ్లలో టీచర్లు నివాసం ఉండేలా చూడాలని ఎమ్మెల్యే కొండ్రు మురళి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన సీఎం తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వివిధ గ్రామాలు, రహదారులపై హరిజన వాడ అనే పేర్లను మార్చాలంటూ పూతలపట్టు శాసనసభ్యుడు మురళీమోహన్ ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై తక్షణమే చర్యలు చేపడతామని సీఎం స్పష్టం చేశారు. ఈ సమావేశానికి మంత్రులు డీబీవీ స్వామి, వి.అనిత, జి. సంధ్యారాణి, ఎంపీలు కృష్ణప్రసాద్, దగ్గుమళ్ల ప్రసాద్ సహా రాష్ట్ర వ్యాప్త ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల శాసనసభ్యులు, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# యూపీలో మసీదు కూల్చివేత..

## తెల్లవారుజామున చర్యపై అసదుద్దీన్ ఒవైసీ, అఖిలేశ్ ఫైర్

మొదటిపేజీ తరువాయి

శనివారం ఉదయం భారీ భద్రత బలగాల నడుమ అధికారులు ఈ కూల్చివేత ప్రక్రియను పూర్తి చేశారు. కలెక్టరేట్ ప్రాంగణంలోని ఐదు ప్రధాన ద్వారాలను మూసివేసి, న్యాయవాదులతో సహా ఎవరినీ లోపలికి అనుమతించలేదు. ముందుజాగ్రత్త చర్యగా ఐదు కంపెనీల పీఏసీ, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలను మోహరించారు. ప్రభుత్వ భూమిలో ఉన్న అక్రమ నిర్మాణాన్ని తొలగించామని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు సంయమనం పాటించాలని, ఎటువంటి వదంతులను నమ్మవద్దని సహారన్‌పూర్ రేంజ్ డీఐజీ అభిషేక్ సింగ్ విజ్ఞప్తి చేశారు. ఈ మసీదు అక్రమ నిర్మాణమని పేర్కొంటూ 2025లో బజరంగ్ దళ్ నేత వికాస్ త్యాగి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సహారన్‌పూర్ సిటీ మేజిస్ట్రేట్, జూలై 16న ఆ నిర్మాణాన్ని అక్రమంగా నిర్ధారిస్తూ కూల్చివేతకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ మసీదు కమిటీ జిల్లా కోర్టును ఆశ్రయించగా, సెప్టెంబర్ 2న న్యాయస్థానం వారి అప్పీల్‌ను తిరస్కరించింది.ఈ ఘటనపై స్పందించిన అసదుద్దీన్ ఒవైసీ, హైకోర్టును ఆశ్రయించే అవకాశం ఇవ్వకుండా అడ్డుకోవడానికే ప్రభుత్వం తెల్లవారుజామున కూల్చివేత చర్యలు చేపట్టిందని విమర్శించారు. "బీజేపీ ప్రభుత్వానికి మసీదు అనే పదంపైనే ద్వేషం ఉంది" అని ఆయన మండిపడ్డారు. మసీదు కమిటీకి అవసరమైన న్యాయ సహాయం అందిస్తామని ఒవైసీ హామీ ఇచ్చారు.సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సైతం ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. "బాధితులకు హైకోర్టు లేదా సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం ఎందుకు కల్పించలేదు? ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు కుమ్మక్కై న్యాయం అందకుండా చేశారు. ఇతర మతాలను గౌరవించని వారు సనాతనులు కాలేరు" అని ఆయన వ్యాఖ్యానించారు.

# బ్లూ బెల్స్ హైస్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ సెప్టెంబర్ 05 ప్రజాసీమ**

హనుమాన్‌నగర్‌లోని బ్లూ బెల్స్ హైస్కూల్‌లో శనివారం కృష్ణాష్టమి, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలో ఆకట్టుకోగా, శ్రీకృష్ణుని జీవిత విశేషాలు, గీతా సందేశం, ధర్మం, నీతి విలువలపై సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని స్మరించుకుంటూ ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ జంగా సునీత మనోహర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణుని బోధనలు స్ఫూర్తిదాయకమని, విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు అలవరచుకోవడంతో పాటు గురువుల పట్ల గౌరవం, కృతజ్ఞత కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.







# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## -హెచ్ఎం నరసింహారావు

## -ఆరెంద జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**మంథని ప్రతినిధి ప్రజాసీమ, సెప్టెంబర్ 05 :**

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆరెంద జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు ఈదులపల్లి నరసింహారావు సూచించారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని మంథని మండలం ఆరెంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయుడు అందించే విద్య, విలువలు, క్రమశిక్షణ విద్యార్థుల జీవితంపై ఎంతో ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల్లో విద్యతో పాటు మంచి నడవడిక, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధతో చదివి పాఠశాలకు మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. విద్యార్థులు కూడా తమ లక్ష్యాలను చిన్న వయసులోనే నిర్దేశించుకుని, వాటిని సాధించే దిశగా నిరంతరం శ్రమించాలని సూచించారు. ప్రతిభ ఒక్క రోజులో రాదని, ప్రతిరోజూ క్రమశిక్షణతో చదవడం, ఉపాధ్యాయుల సూచనలు పాటించడం, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు జ్ఞానంతో పాటు వినయాన్ని అలవర్చుకోవాలని ఆకాంక్షించారు.

### ఉపాధ్యాయుల బోధనను సద్వినియోగం చేసుకోవాలి: సీఆర్పీ మల్లయ్య




విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా వినాలని సిఆర్పి మల్లయ్య సూచించారు. తరగతి గదిలో చెప్పే విషయాలను ఇంటి వద్ద పునశ్చరణ చేసుకుంటూ సందేహాలను ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఎంతో ముఖ్యమని, వారి సూచనలను పాటిస్తూ కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని చెప్పారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరంలో పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలిగా పనిచేసిన శ్రీలత విద్యార్థుల విద్యాభ్యాసంపై చూపిన ప్రత్యేక శ్రద్ధను పాఠశాల యాజమాన్యం అభినందించింది. ఆమెకు లభించే 27 రోజుల సెలవుల్లో 16 రోజులు కూడా పాఠశాలకు హాజరై విద్యార్థులకు బోధన అందించినందుకు గుర్తింపుగా ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు ఆమెను ఉత్తమ ఉపాధ్యాయురాలిగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని చాటుకుంటూ వారిని ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులకు ప్రేమతో తీసుకొచ్చిన చిరు కానుకలను అందజేసి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యాభివృద్ధి, భవిష్యత్తు లక్ష్యాలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓడ్నాల సహేందర్,సువార్త, మమత, పద్మజ, ఎం.డి. గియాసుద్దీన్, శ్రీవాణి, శ్రీలత, అమన్ తదితరులు పాల్గొన్నారు.

# లక్కీ లాటరీ సీఎం రేవంత్‌ను కూల్చే రోజులు త్వరలోనే ఉన్నాయి: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

ప్రధాని మోదీనే గడగడలాడించిన తెలంగాణ యువశక్తికి రేవంత్ రెడ్డి ఓ లెక్కే కాదన్నారు. ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్ పేరిట పెద్ద పెద్ద మాటలు చెప్పిన కాంగ్రెస్ నేతలు, అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు ఇవ్వడం మానేసి లూటీఫికేషన్‌లు నడుపుతున్నారని మండిపడ్డారు.ఎమ్మెల్యే పదవికి కేసీఆర్ రాజీనామా చేయాలంటున్న కాంగ్రెస్ నేతలకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన కేసీఆర్ రాజీనామా చేయాలా, లేక ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను వంచించిన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలా అని ప్రశ్నించారు. ప్రజలకు చేసిన 420 రకాల మోసాలకు గానూ రేవంత్ రెడ్డి 420 సార్లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేవలం ఒక్క మంత్రిని బర్తరఫ్ చేయడం కాదని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్నే బర్తరఫ్ చేసే రోజులు రాబోతున్నాయని హెచ్చరించారు. మంత్రులు కమీషన్ల కోసం కొట్టుకుంటున్నారని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తమ ప్రభుత్వం 2.32 లక్షల ఉద్యోగాలు ఇస్తే, ఈ వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చినవి కేవలం 16 వేల ఉద్యోగాలేనని చెప్పారు. ఉద్యోగాల కల్పనపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.

# రేవంత్ రెడ్డి ఇంటికి ఒక న్యాయం.. ప్రజలకు మరో న్యాయమా?: రఘునందన్ రావు

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసాన్ని ఏ దరఖాస్తు ఆధారంగా 22ఏ జాబితా నుంచి తొలగించారో, అదే నిబంధనలను సామాన్య ప్రజల ఆస్తులకు కూడా వర్తింపజేసి వెంటనే తొలగించాలని ఎంపీ రఘునందన్ రావు సూటిగా నిలదీశారు. కేవలం సాంకేతిక తప్పు జరిగిందని రెవెన్యూ మంత్రి క్షమాపణలు చెబితే సరిపోదని, తక్షణమే ఆ తప్పును సరిదిద్ది ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ 22ఏ జాబితా పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కేసీఆర్ కు పట్టిన గతే రేవంత్‌కూ పడుతుంది:

మొదటిపేజీ తరువాయి

గతంలో కేసీఆర్ ప్రభుత్వం 'ధరణి'తో ప్రజలను పీడించి ఏ విధంగా అధికారానికి దూరమైందో... ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే బాటలో పయనిస్తూ తన గోతిని తానే తవ్వుకుంటున్నారని మండిపడ్డారు. హైడ్రా, క్యూర్, 22ఏ వంటి నిర్ణయాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, 30 శాతం కమీషన్ల కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో బీఆర్ఎస్ కంటే దారుణమైన పరాభవం తప్పదని స్పష్టం చేశారు. వెంటనే 22ఏ కింద చేర్చిన బాధితుల భూములపై రివ్యూ జరిపి, ఆ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుందని తేల్చిచెప్పారు.

# కొండా సురేఖ స్థానంలో ఎవరు?..

## కేబినెట్ విస్తరణపై పీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు

కొండా సురేఖను మంత్రి వర్గం నుంచి తప్పించడం పూర్తిగా ఏఐసీసీ నిర్ణయమని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. ఆమెపై చర్యలు తీసుకోకుండా ఆపేందుకు ప్రయత్నించినా.. ఏఐసీసీ ఈ విషయంలో సీయస్‌గా ఉండటంతో నిర్ణయం జరిగిపోయిందన్నారు. ఇప్పట్లో విస్తరణ లేనట్లే!ప్రస్తుతం కేబినెట్ విస్తరణకు సంబంధించి హైకమాండ్ నుంచి తమకు ఎలాంటి సమాచారం లేదని పీసీసీ చీఫ్ తెలిపారు. రాష్ట్రంలో మంత్రివర్గాన్ని ఎప్పుడు విస్తరించాలనేది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయిస్తారని స్పష్టం చేశారు.తనకు మంత్రి పదవి దక్కుతుందంటూ జరుగుతున్న ప్రచారంపైనా మహేశ్‌కుమార్ గౌడ్ స్పందించారు. ఈ వార్తలపై తనకు ఎలాంటి సమాచారం లేదని తేల్చిచెప్పారు. దీంతో కొండా సురేఖ స్థానంలో ఎవరికి అవకాశం దక్కుతుందన్న చర్చకు ఇప్పటికైతే స్పష్టత రాలేదు.

# ఉపాధ్యాయుల కంటతడి ఏ దేశానికి, ఏ రాష్ట్రానికి మంచిది కాదు: బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి

స్వయంగా ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నప్పటికీ ఉపాధ్యాయుల కనీస సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోకపోవడం శోచనీయమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా గురువులకు ఉచిత హామీల పాఠాలు చెప్పడం మానేసి, వారి సమస్యలను పరిష్కరించడం అనే ప్రాథమిక పాఠాన్ని నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు. టీచర్స్ డే రోజైనా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, సమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామీ ఇవ్వడమే ఆ ఉపాధ్యాయ లోకానికి ఇచ్చే నిజమైన గౌరవమని బండి సంజయ్ స్పష్టం చేశారు. వారి సమస్యలను పరిష్కరించడం అనే ప్రాథమిక పాఠాన్ని నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు. టీచర్స్ డే రోజైనా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, సమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామీ ఇవ్వడమే ఆ ఉపాధ్యాయ లోకానికి ఇచ్చే నిజమైన గౌరవమని బండి సంజయ్ స్పష్టం చేశారు.



ప్రజాసీమ

# మారుమూల గ్రామం నుంచి... ఉత్తమ ఉపాధ్యాయుడిగా

**కొండలు దాటి చదువుకున్న పట్టుదల..**

**నేడు విద్యార్థులకు మార్గదర్శకుడిగా గుర్తింపు**

రైల్వే కోడూరు (ప్రజాసీమ)

మారుమూల గ్రామంలో కనీస సౌకర్యాలు లేని పరిస్థితుల్లో పుట్టి.. కొండలు, కోనల మధ్య నడిచి పాఠశాలకు వెళ్లి చదువుకున్న ఓ విద్యార్థి.. నేడు ఉత్తమ ఉపాధ్యాయుడిగా నిలిచి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఆయనే ఊటుకూరు పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ పాఠశాల సహాయకుడు (ఇంగ్లిష్)గా విధులు నిర్వహిస్తున్న గోగల పుల్లయ్య. 2026 సంవత్సరానికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు పుల్లయ్య ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం కలెక్టర్ సభ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. వినూత్న బోధనతో విద్యార్థుల్లో ప్రతిభ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు ఇంగ్లిష్ బోధనలో వినూత్న పద్ధతులను అమలు చేస్తూ వారి విద్యా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు పుల్లయ్య విశేష కృషి చేస్తున్నారు. విద్యార్థుల స్థాయిని గుర్తించి వారికి అర్థమయ్యే రీతిలో బోధించడం, చదువుపై ఆసక్తిని పెంచడం వంటి అంశాల్లో ఆయన చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు గుర్తింపుగా ఈ పురస్కారం దక్కింది. కొండలు దాటి... బడికి పుల్లయ్య





స్వగ్రామం పెర్లకుంట. పెనగలూరు మండలానికి సుమారు 18 కిలోమీటర్ల దూరంలో కొండలు, కోనల మధ్య.. చుట్టూ అరణ్యంతో ఉన్న మారుమూల గ్రామమది. ఒకప్పుడు గ్రామానికి సరైన రహదారి, విద్యుత్ దీపాలు వంటి కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో ఉండేవి కావు. పాఠశాలకు వెళ్లాలంటే కొండలు




ఎక్కి దిగుతూ కాలినడకన ప్రయాణించాల్సిన పరిస్థితి. అలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ చదువుపై ఉన్న ఆసక్తి, పట్టుదలతో పుల్లయ్య పెనగలూరు ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగించారు. కొండలు ఎక్కి దిగుతూ పాఠశాలకు వెళ్లడం కష్టంగా మారడంతో అక్కడి వసతి గృహంలో ఉంటూ చదువుకున్నారు. ఒక్కరే పదో తరగతి ఉత్తీర్ణతఆ రోజుల్లో వసతి గృహంలో పదో తరగతి చదివిన 33 మంది విద్యార్థుల్లో పుల్లయ్య ఒక్కరే ఉత్తీర్ణత సాధించడం ఆయన పట్టుదలకు నిదర్శనం. సుమారు 500 కుటుంబాలు ఉన్న తన స్వగ్రామంలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించిన వ్యక్తిగా ఆయన నిలిచారు. మారుమూల ప్రాంతానికి చెందిన ఓ విద్యార్థి పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడం గ్రామస్థులకు స్ఫూర్తిగా మారింది. చదువే ఆయుధంగా. ఎదురైన ప్రతి కష్టాన్ని అధిగమిస్తూ ఉన్నత విద్యను అభ్యసించిన పుల్లయ్య ఎం.ఏ., బి.ఈడీ., ఎం.ఫిల్. విద్యార్హతలు సాధించారు. అనంతరం ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకుని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తున్నారు. తాను ఎదుర్కొన్న కష్టాలు తన విద్యార్థులకు ఎదురుకాకూడదనే సంకల్పంతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ.. చదువుతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చనే నమ్మకాన్ని కల్పిస్తున్నారు. పాఠశాలలో హర్షాతిరేకాలు గోగల పుల్లయ్యకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుహాని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. పుల్లయ్య సేవలను గుర్తించి ప్రతిష్ఠాత్మక అవార్డుకు ఎంపిక చేయడం పాఠశాలకే గర్వకారణమని పేర్కొన్నారు. ఆయనను అభినందిస్తూ ఉపాధ్యాయులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. పుల్లయ్య స్వగ్రామమైన పెర్లకుంట గ్రామస్తులు సైతం ఆనందం వ్యక్తం చేస్తూ.. తమ గ్రామం నుంచి ఎదిగిన వ్యక్తికి జిల్లా స్థాయిలో గుర్తింపు రావడం గర్వంగా ఉందన్నారు.

# దశాబ్దాల నాటికల సాకారం చేయండి

**టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి**

సిద్ధవటం ప్రజాసీమ

గత 38 ఏళ్లుగా కేవలం శిలాఫలకానికే పరిమితమైన చారిత్రాత్మక వంతెన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి ప్రజల కష్టాలు తీర్చాలని రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గారిని కోరారు. శనివారం రాయచోటిలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న కూటమి నాయకులు రాష్ట్ర కార్యదర్శి శనివారం మోహన్ రెడ్డి గారు ఈ మేరకు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శనివారపు మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆనాటి ముఖ్యమంత్రి తెలుగుజాతి ఆరాధ్య దైవం, సర్గీయ నందమూరి తారక రామారావు గారు 1988లో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. అయితే దురదృష్టవశాత్తు ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాల నిర్లక్ష్యం, పాలకుల ఉదాసీనత వల్ల ఆ బ్రిడ్జి ఇప్పటికి నోచుకోలేదని కేవలం శిలాఫలకానికే పరిమితమైందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిడ్జి లేకపోవడం వల్ల ఆయా ప్రాంతాల ప్రజలు ముఖ్యంగా రైతులు, విద్యార్థులు, బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎన్టీఆర్ గారు కన్న కల సాకారం కావాలన్నా ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల ఇబ్బందులు తొలగాలన్న ప్రస్తుత ప్రజా ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు 1988 నాటి శంకుస్థాపన వివరాలను మరియు వంతెన పెండింగ్ ప్రతిపాదనలను తక్షణమే సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ గారు సంకల్పించిన ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నిధుల కొరత లేకుండా చూసి ఈ బ్రిడ్జి నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని శనివారం మోహన్ రెడ్డి గారికి మంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు స్థానిక నేతలు పాల్గొన్నారు.





# ప్రభుత్వ బడులకు పూర్వవైభవం తేవాలి

**విద్యారంగ పునరుద్ధరణలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర**

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

కాకినాడజిల్లా ప్రజాసీమ

కాకినాడ ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపు నిచ్చారు. విద్యారంగ పునరుద్ధరణలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. కాకినాడ జిల్లా విద్యారంగంలో అన్ని అంశాల్లో ముందంజలో ఉండేలా ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని సూచించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని శనివారం కాకినాడ జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జేఎన్టీయూ అలుమ్ని ఆడి టోరియంలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జేఎన్టీయూ ఉపకులపతి ఆచార్య సిఎస్ఆర్కె. ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రియ తదితరులు ముఖ్య అతిథులుగా



హాజరయ్యారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం విద్యారంగంలో విశేష సేవలందించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ. ఉపాధ్యాయుల అంకి తభావం, కృషి వల్లే ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం మరింత పెరుగుతుందని అన్నారు. గతంలో ప్రభుత్వ బడులకు ఉన్న ఆదరణ, పూర్వ వైభవాన్ని తిరిగి





తీసుకురావాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. కేవలం పాఠ్యాంశాలను పూర్తి చేయడమే ఉపాధ్యాయుల బాధ్యత కాదని, విద్యార్థులు ప్రతి అంశాన్ని పూర్తిగా అర్థం చేసుకునేలా బోధించి, వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం, వారిని ఉన్నత స్థానాలకు చేరేలా తీర్చిదిద్దడమే ప్రతి ఉపాధ్యాయుడి ప్రధాన లక్ష్యం కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ పాల్గొని గొల్లప్రోలు ఉపాధ్యాయుడు దాసం శ్రీనివాస్ సన్మానించారు

# చైతన్యలో అట్టహాసంగా ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు

**- హాజరైన సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపి ఆనందన్**

మదనపల్లె (ప్రజాసీమ) :

పట్టణంలోని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.పి ఆనందన్, అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం, జనరల్ సెక్రటరీ ఎ.కవితా రాణి, కోశాధికారి పట్నం గిరిజమ్మాళ్, విశ్రాంత ఉపాధ్యాయులు ఎం.రామకృష్ణయ్య, ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయులు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా భారతదేశ మాజీ రాష్ట్రపతి, గొప్ప విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘన నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ఉపన్యాసాలు, సూక్తులు, పాటలు, నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకుని గురువుల పట్ల తమ గౌరవాన్ని చాటుకున్నారు. అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నేటి తరానికి ఉపాధ్యాయులు పట్టుకొమ్మల వంటివారు. విలువలతో కూడిన విద్యను అందిస్తూ, పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చే మహోన్నత బాధ్యత ఉపాధ్యాయులది. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమైందని పేర్కొన్నారు. జనరల్ సెక్రటరీ ఎ.కవితా రాణి మాట్లాడుతూ గురు అనుగ్రహం, ఉపాధ్యాయుల ఆశీస్సులు ఉంటేనే విద్యార్థులు బంగారు భవిష్యత్తును నిర్మించుకోగలరు. అజ్ఞానం అనే చీకటి నుండి విజ్ఞానం అనే వెలుగులోకి నడిపించే వారు గురువులు. అందుకే గురువులకు శతకోటి వందనాలని తెలిపారు. అలాగే విద్యార్థులు తమ గురువులను గౌరవించి వారి బాటలో నడవాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులందరినీ ఘనంగా సన్మానించి జ్ఞాపికలు, కానుకలు అందజేశారు. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ తరపున ఉత్తమ ఉపాధ్యాయురాలిగా శ్రీమతి సి.ఆర్.రెడ్డి ప్రసన్నని ప్రశంసా పత్రం మరియు సన్మానంతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బి.జనార్ధన్, సి.ఆర్ రెడ్డి ప్రసన్న, ఈ.భార్గవి, ఎస్.భారతి, డి.నేత్రావతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ సమాజ నిర్మాణంలో వారి పాత్ర చిరస్మరణీయమని పేర్కొంటూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.







# ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతకు గుడ్‌న్యూస్!

**పిఠాపురంలో నేడు జాబ్ మేళా**

పిఠాపురం: (ప్రజాసీమ )

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (పాడా ) ఆధ్వర్యంలో ఆదివారం జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సంబంధిత శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు. పిఠాపురంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఉదయం 9 గంటలకు జాబ్ మేళా ప్రారంభం కానుంది. వివిధ ప్రైవేట్ సంస్థల్లో అందుబాటులో ఉన్న ఉద్యోగాలకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి పిఠాపురం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో జాబ్ మేళాకు హాజరై ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ కోరారు. అభ్యర్థులు తమ విద్యార్హత ధ్రువపత్రాలు, రెజ్యూమ్‌తో పాటు అవసరమైన ఇతర పత్రాలను వెంట తీసుకురావాలని సూచించారు. అర్హత కలిగిన




అభ్యర్థులు జాబ్ మేళాలో అందుబాటులో ఉన్న ఉద్యోగాలు, విద్యార్హతలు తదితర వివరాలను ముందుగానే తెలుసుకుని హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు: 8500885866, 9440756250 నంబర్లను సంప్రదించవచ్చు. ఉద్యోగ అవకాశాలు, జాబ్ మేళాకు సంబంధించిన పూర్తి వివరాలను ఖుఱజూబఅఖుఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు.

# ఎమ్మెల్యే నల్లారితో జి.శంకర్ యాదవ్ ఆత్మీయ కలయిక

మదనపల్లె (ప్రజాసీమ) :

తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా ఇటీవల నియమితులైన జి.శంకర్ యాదవ్ వరుసగా జిల్లాలోని ప్రముఖ టిడిపి నేతలు, మంత్రులను కలుస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ముందుగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని పలు అంశాలపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తనకు రాజకీయంగా అత్యంత సన్నిహితుడని, వారి సూచనలు, సలహాలు తనకెంతో దోహదపడతాయన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధికి సహకారం అందించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. పరస్పర సహకారంతో నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. నియోజకవర్గంలో కూటమి నాయకులను కలుపుకొని పోయి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటుతామని కిషోర్ రెడ్డికి తెలిపారు. అనంతరం శంకర్ యాదవ్ కి కిషోర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ మహోన్నత శక్తి

- హెచ్ఎం శ్రీనివాసుల రెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

గొప్ప తత్వవేత్త, విద్యావేత్త అయిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ మహోన్నత శక్తి అని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాసుల రెడ్డి వెల్లడించారు. శనివారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆ పాఠశాల ఆవరణలో డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయుడిగా ఆయన చేసిన సేవలు వర్ణనాతీతం, క్రమశిక్షణతో మెలిగి దేశ అత్యున్నత పదవైన రాష్ట్రపతి స్థాయికి ఎదిగి ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణవేణి, మహబూబ్ బాషా, చెన్నకేశవరెడ్డి, జనార్ధన్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# మాదకద్రవ్యాలపై అవగాహన.. ఈగల్ పల్లెబాట

## గొల్లప్రోలు మండలం ఏ. విజయనగరంలో 200 మంది ఉపాధి కూలీలకు అవగాహన కార్యక్రమం

**కాకినాడ జిల్లా (ప్రజాసీమ )**

గొల్లప్రోలు, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా నిర్వహిస్తున్న "ఈగల్ పల్లెబాట" కార్యక్రమంలో భాగంగా గొల్లప్రోలు మండలం ఏ. విజయనగరం గ్రామంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉపాధి శ్రామికులుగా పనిచేస్తున్న కార్మికులకు గంజాయి, మత్తు పదార్థాలు, ఇతర మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తుల ఆరోగ్యంపై మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఈగల్ బృందం వివరించింది. యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులు కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని సూచించారు.

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.కార్యక్రమంలో ఈగల్ టీం సభ్యుడు బి. సూర్యచక్ర, ఏపీవో బెజవాడ సత్యనారాయణ, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, సుమారు 200 మంది ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.




# రాయచోటిలో రాష్ట్ర మంత్రులను కలిసిన జి.శంకర్ యాదవ్

**మదనపల్లె (ప్రజాసీమ) :**

అన్నమయ్య జిల్లా రాయచోటిలో శనివారం నిర్వహించిన ప్రజాచేరువ కార్యక్రమానికి రోడ్లు భవనాల శాఖ మంత్రి,అన్నమయ్య జిల్లా ఇంచార్జి మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి,రవాణా,క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,జోన్-4 కో-ఆర్డినేటర్ దామచర్ల సత్యలు హాజరయ్యారు.ఈ నేపథ్యంలో తంబల్లపల్లె నియోజకవర్గం ఇంచార్జి,మాజీ శాసనసభ్యులు జి.శంకర్ యాదవ్ మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ముందుగా జి.శంకర్ యాదవ్ ని వారు ఆప్యాయంగా పలకరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రస్తుతం రాజకీయాలపై కాసేపు చర్చించుకున్నారు.వెనుకబడిన తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని మంత్రులకు శంకర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు.తంబళ్లపల్లిలో టిడిపి పూర్వవైభవానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని,పార్టీ శ్రేణులకు భరోసా కల్పిస్తామన్నారు.తనకు ఇన్చార్జిగా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుతోపాటు మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.



# ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

- కరస్పాండెంట్ డా.ఎస్ఎఫ్ బాషా
- ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**వేంపల్లె ప్రజాసీమ:**

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు స్థానిక లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ డా.ఎస్ఎఫ్ బాషా అన్నారు. శనివారం ఆ పాఠశాల ఆవరణలో డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులకు శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రతి ఏటా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుకుంటామని, మన భవిష్యత్ ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించే గురువులను స్మరించుకుంటూ, వీరి సేవలకు కృతజ్ఞతలు తెలిపే ఈ రోజు ప్రత్యేకమైనదన్నారు. అలాగే డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యావేత్తగా అందించిన సేవలపై కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముబీన, డైరెక్టర్ డా.అన్వర్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# కేసి గుప్తా జయంతి,వాసవి వారోత్సవాల వేళ సేవాకార్యక్రమాలు

- వాసవి క్లబ్ అధ్యక్షుడు వివి కృష్ణారావు వెల్లడి

**మదనపల్లె (ప్రజాసీమ) :**

కేసి గుప్తా జయంతి,వాసవి వారోత్సవాల సందర్భంగా వాసవి క్లబ్ మదనపల్లె వారి ఆధ్వర్యంలో శనివారం టీచర్స్ డేని పురస్కరించుకొని భావితరాలకు విద్యను ఉపదేశించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులను క్లబ్స్ గుర్తించి ప్రస్తుతము పనిచేయుచున్న మరియు విశ్రాంత ఉపాధ్యాయులకు స్థానిక సొసైటీ కాలనీలోని రామాలయ కళ్యాణ మండపం నందు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి వారిని శాలువాలతో సత్కరించి వారికి తగు రీతిలో బహుమతులు అందజేసి ఉపాధ్యాయులను అందరినీ గౌరవించడం జరిగింది.ఉపాధ్యాయులు నవసమాజ నిర్మాతలని,వారిని గౌరవించుకోవడం మన బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వివి కృష్ణారావు,సెక్రెటరీ ఇ.వినయ్ కుమార్,ట్రెజరర్ కోటా చంద్రశేఖర్ గుప్తా,పూర్వ అధ్యక్షులు రాచపల్లి రాజేష్,సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బి.కె అనిల్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ పిన్నపాటి రామ్ కుమార్,సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ చైర్మన్ పి.వి సుబ్రహ్మణ్యం,వికేఎస్పీ ఇన్చార్జ్ రాచపల్లి రాఘవేంద్ర,సభ్యులు వై.సంతోష్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



# శ్రీచైతన్యలో ఉపాధ్యాయ దినోత్సవం

- చిన్నారుల ప్రత్యేక వేషధారణలు, నృత్య ప్రదర్శనలు

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. శనివారం డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని చిన్నారులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయుల పట్ల గౌరవం, ప్రేమ, కృతజ్ఞతలను తెలియజేస్తూ విధ్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు, నాటికలు, ప్రత్యేక వేషధారణలు, ప్రసంగాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గురువులు అందిస్తున్న మార్గదర్శకత్వం, ప్రోత్సాహం, విలువలపై వివరించారు. ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా విధ్యార్థుల భవిష్యత్ కు సరైన దిశానిర్దేశం చేస్తూ మంచి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతున్నారని విధ్యార్థుల ప్రసంగాలు కొనసాగాయి. అలాగే కరస్పాండెంట్ బంద్రెడ్డి చక్రపాణి రెడ్డిని ఉపాధ్యాయులందరూ కలిసి ఘనంగా సత్కరించారు.




# పూజ, ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొననున్న మధుసూదన నాయుడు!

**పుంగనూరు ప్రజాసీమ :**



తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మధుసూదన్ నాయుడు ఆదివారం మండల పరిధిలోని పలు దేవాలయాలలో పార్టీ కార్యకర్తల ఆహ్వానం మేరకు పూజ కార్యక్రమంలో పాల్గొని , పట్టణంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని, అలాగే అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్ట నున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ కార్యాలయం నుండి పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలలో మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయ పాత్ర కీలకం

- హెచ్ఎం నాగాంజనేయులు

**వేంపల్లె ప్రజాసీమ:**

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం నాగాంజనేయులు అన్నారు. శనివారం డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. హెచ్ఎం మాట్లాడుతూ డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిన్నప్పటి నుంచే విద్య మీద మక్కువతో ఉన్నత విద్యను అభ్యసించి ఓ వైపు ప్రొఫెసర్ గా, మరోవైపు రాజకీయ వేత్తగా ప్రశంసలు అందుకున్నట్లు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయ బృందం హెచ్ఎం నాగాంజనేయులను శాలువతో ఘనంగా సత్కరించారు. ఆట పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెరుకూరి శ్రీనివాసులు, ఫక్రుద్దీన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు ఇద్దరి గాయాలు!

**పుంగనూరు ప్రజాసీమ :**

మండల పరిధిలోని కృష్ణం రెడ్డి పల్లి రోడ్డు నందు శనివారం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో ఇద్దరి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది స్థానికుల సమాచారం మేరకు వివరాల్లోకి వెళ్తే బాగేపల్లి గ్రామానికి చెందిన మణి భార్య శ్రీలత(30) అదే గ్రామానికి చెందిన యువ నాగేంద్ర భార్య జయంతి(28) ద్విచక్ర వాహనంలో పుంగనూరు నుండి బాగేపల్లి కి వెళుతుండగా మార్గమధ్యంలో కృష్ణంరెడ్డిపల్లి రోడ్ లోని అమ్మ వాటర్ సమీపంలో కారు ఢీకొనడంతో గాయపడ్డారు గమనించిన స్థానికులు హుటాహుటిన పుంగనూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్ర మంత్రులను కలిసిన సిద్ధవటం టీడీపీ నాయకులు

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి**

**సిద్ధవటం ప్రజాసీమ**

రాయచోటి నియోజకవర్గంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల వేదిక 'ప్రజాదర్బార్' కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రివర్యులు శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారిని, రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడల శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని, అలాగే రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్ గారిని సిద్ధవటం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా నాయకులు మంత్రులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శనివారం మోహన్ రెడ్డి గారు ప్రత్యేకంగా మాచుపల్లి నుండి ఖాదర్ బంగ్లా బ్రిడ్జి నిర్మాణం కోసం ఒక వినతి పత్రాన్ని రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గారికి అందజేశారు. బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన విన్నవించారు. అదేవిధంగా, రాష్ట్ర నూర్ భాషా/దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు గారు, మాధవరం వన్ గ్రామం వద్ద తరచూ జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు హైవేపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. వాహన చోదకుల వల్ల ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందుల నుండి రక్షణ కల్పించాలని తన లెటర్ ప్యాడ్‌పై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రులను కలిసిన వారిలో సిద్ధవటం మండల సింగిల్ విండో చైర్మన్ దారపునేని రామానాయుడు గారు, భాకరాపేట మాజీ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, మండల ఐటీడీపి అధ్యక్షులు పెగడ హరి ప్రసాద్ వంటి పలువురు నాయకులు ఉన్నారు.





# సాయిరజిత గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో.. గండి అంజన్న భక్తులకు అన్నదానం

- భారీగా తరలివచ్చిన భక్తజనం
- గత పదేళ్ల నుంచి నిర్వహణ

**వేంపల్లె ప్రజాసీమ:**



స్థానిక సాయిరజిత గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో గండి వీరాంజనేయ స్వామి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. శ్రావణమాస నాల్గో శనివారం సందర్భంగా గండిరోడ్డులోని సాయి రజిత ఫిల్లింగ్ స్టేషన్ వద్ద భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు గండి క్షేత్రానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకుంటారు. గత పదేళ్ల నుంచి ప్రతి ఏటా నాల్గో శనివారం వేంపల్లె మండల జడ్పీటిసి సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని భక్తులకు అన్నదానం పంపిణీ చేశారు.

# భాకరాపేట లో గ్రామ సభ

## ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించండి

## మండల తాసిల్దార్ విజయ్ కుమార్

సిద్ధవటం (ప్రజాసీమ)

మండలంలోని భాకరాపేట సచివాలయంలో శనివారం గ్రామ సభ నిర్వహించారు ఈ సందర్భంగా, మండల తాసిల్దార్, విజయ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని పెద్దపల్లి గ్రామపంచాయతీలో ఎస్సీ, ఓటర్లు, 698, ఎస్టి,159 బిసి,2077, ఇతరులు,790 ఓటర్లుగా గుర్తించామని 12 పోలింగ్ బూతులలో ఓటర్లు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తాజాగా ఓటు హక్కు వినియోగించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఓటర్ల లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చని గ్రామ సభలో తెలిపారు ఈ కార్యక్రమంలో, పంచాయతీ డెవలప్మెంట్ అధికారి శ్రీనివాసులు టిడిపి సీనియర్ నేత రాజంపేట బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు చెంచయ్య నాయుడు ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ పుల్లయ్య , గ్రామ ప్రజలు పాల్గొన్నారు






# శ్రీవిద్యారణ్య గురుకులంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

కలకడ ప్రజాసీమ :

స్థానిక శ్రీవిద్యారణ్య గురుకులంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయుల సేవలను, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో వారి పాత్రను గుర్తు చేసుకుంటూ పాఠశాల ఆవరణలో వేడుకలను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి మునీంద్ర నాయక్, మదనపల్లె ఎస్‌బీఐ లైఫ్ బ్రాంచ్ మేనేజర్ షణ్ముఖి దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, క్రమశిక్షణ, నైతిక విలువలు, మంచి నడవడి, సామాజిక బాధ్యత వంటి అంశాలను నేర్పించడంలో ఉపాధ్యాయులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం పాఠశాలలో సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా సత్కరించారు. వారికి పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో పాదపూజ నిర్వహించి ఘనంగా సన్మానం చేశారు. ఎన్నో సంవత్సరాల పాటు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, వారి భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసిన విశ్రాంత ఉపాధ్యాయులను గౌరవించడం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు తమ విద్యాబోధన అనుభవాలను, విద్యార్థులతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని చాటుకున్నారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల సమన్వయంతో వేడుకలు విజయవంతంగా సాగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. విశ్రాంత ఉపాధ్యాయులను గౌరవించడం ద్వారా విద్యార్థుల్లో గురువుల పట్ల గౌరవభావం మరింత పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు.

# దాతృత్వం చాటుకున్న లయన్స్ క్లబ్ డీసీ మెంబర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు పాఠశాలకు కంప్యూటర్ పరికరాల వితరణ







కలకడ ప్రజాసీమ :

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కలకడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కదిరాయచెరువులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.90 వేల విలువైన కంప్యూటర్ పరికరాలను అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయుల కోరిక మేరకు లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ (డీసీ) మెంబర్ లయన్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు తన సొంత నిధులతో కంప్యూటర్, మానిటర్, ప్రింటర్, హార్డ్‌డిస్క్ తదితర పరికరాలను స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో చక్రపాణి, ఎంఈవో నాయక్, కదిరాయచెరువు సర్పంచ్ కమలనాథ్ హాజరై పాఠశాలకు కంప్యూటర్ పరికరాలను అందజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ఇటువంటి సహకారం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లయన్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... విద్యార్థుల జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులకు సరైన మార్గనిర్దేశం చేసేది గురువులేనని, ఉపాధ్యాయులు అందించే విద్య, క్రమశిక్షణ, విలువలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు గురువులను గౌరవిస్తూ, వారు చూపిన మార్గంలో నడిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. పాఠశాలలో కంప్యూటర్ సౌకర్యం అందుబాటులోకి రావడం వల్ల విద్యార్థులకు డిజిటల్ విద్య, కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకునే అవకాశం కలుగుతుందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలకడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వై.వి. రమణ, లయన్ బరకం శ్రీనివాసులరెడ్డి, లయన్ కాంతారావు, లయన్ గంగాధర్, లయన్ డైరెక్టర్ హరినాథ్ నాయుడు, లయన్ డైరెక్టర్ పి.వి. నాయుడు, లయన్ డైరెక్టర్ రెడ్డి శేఖర్, లయన్ అశోక్, లయన్ డైరెక్టర్ భరత్ రాజ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సాంకేతిక పరికరాలను సొంత నిధులతో అందించడం పట్ల లయన్ దగ్గుబాటి వెంకటేశ్వరరావును పలువురు అభినందించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని పేర్కొన్నారు

# అంగరంగ వైభవంగా ఉపాధ్యాయ దినోత్సవం

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీ డా.తులసిరెడ్డి

వేంపల్లె ప్రజాసీమ:

స్థానిక నారాయణ విద్యా సంస్థల్లో అంగరంగ వైభవంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. శనివారం డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత డా.తులసిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. సమాజ నిర్మాతలైన ఉపాధ్యాయులను గౌరవించి, కృతజ్ఞతలు తెలిపేందుకు ఉపాధ్యాయునిగా తన జీవితాన్ని ప్రారంభించి భారత రాష్ట్రపతి స్థానాన్ని అలంకరించిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి రోజును జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా 1962లో భారత ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ వెంకట్రామిరెడ్డి, విద్యా సంస్థల కరస్పాండెంట్ నారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి, రవీంద్రారెడ్డి, రమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పీజీఆర్ఎస్‌లో వస్తున్న దరఖాస్తులను క్షేత్రస్థాయి అధికారులు బుట్టలో వేస్తున్నారా?

పీలేరు ప్రజాసీమ:

రైతుల భూ సమస్యలు, ఇతర ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)పై ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి సోమవారం మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో వాటికి పరిష్కారం లభించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వంలో గ్రీవెన్స్‌గా ఉన్న ప్రజా ఫిర్యాదుల వ్యవస్థకు ప్రస్తుతం పీజీఆర్ఎస్ పేరుతో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి, అక్కడ కూడా పరిష్కారం కాకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తీసుకెళ్లి ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నారు. గ్రామాల నుంచి 20 నుంచి 50 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తూ, వ్యయప్రయాసలకు ఓర్చి ప్రజలు ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయాలకు చేరుకుంటున్నారు. అక్కడ దరఖాస్తులు రాయించుకునేందుకు కొందరు రూ.100 నుంచి రూ.200 వరకు చెల్లిస్తున్నారు. అనంతరం క్యూలో నిలబడి అధికారులకు దరఖాస్తులు అందజేస్తున్నారు. దరఖాస్తులోని విషయాలను పరిశీలించిన అనంతరం రసీదు అందజేస్తారు. ఆ దరఖాస్తును కలెక్టర్ లేదా డీఆర్వోకు సమర్పిస్తే, సంబంధిత సమస్యను పరిష్కరించేందుకు తహసీల్దార్లకు పంపిస్తారు. తహసీల్దార్ కార్యాలయానికి చేరిన దరఖాస్తులను సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులకు పంపించి, సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించి నివేదిక అందించాలని అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు చెబుతున్నారు. దీంతో తమ సమస్యకు పరిష్కారం లభిస్తుందని దరఖాస్తుదారులు ఆశపడుతున్నారు. అయితే అసలు సమస్య ఇక్కడే మొదలవుతోందనే ఆరోపణలు ఉన్నాయి. పైస్థాయి నుంచి తహసీల్దార్లకు, అక్కడి నుంచి క్షేత్రస్థాయి రెవెన్యూ అధికారులకు చేరుతున్న పీజీఆర్ఎస్ దరఖాస్తులపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడం లేదని పలువురు దరఖాస్తుదారులు వాపోతున్నారు. కొన్నిచోట్ల దరఖాస్తులు చెత్తబుట్టలో పడుతున్నాయని, మరికొన్ని దరఖాస్తులు అధికారుల టేబుళ్లపైనే పేరుకుపోతున్నాయని ఆరోపిస్తున్నారు. సమస్య పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే ప్రజలు ప్రయాణ ఖర్చులతో పాటు దరఖాస్తులు రాయించుకునే ఖర్చులు భరించడమే కాకుండా, ఒకరోజు తమ పనిని కూడా కోల్పోతున్నారు. ఇంత చేసినా తమ సమస్య పరిష్కారం కాకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ప్రతి సోమవారం పీజీఆర్ఎస్‌లో దరఖాస్తులు స్వీకరించడం, వాటిని సంబంధిత అధికారులకు పంపించడం జరుగుతున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో మాత్రం సమస్యలు సమస్యలుగానే మిగిలిపోతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. కలెక్టర్ కార్యాలయం నుంచి వచ్చిన ఫిర్యాదులు తహసీల్దార్ కార్యాలయనికి, అక్కడి నుంచి వీఆర్ఓలకు చేరుతున్నప్పటికీ వాటిపై చర్యలు తీసుకుంటున్నారా? లేదా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడం, వాటికి రసీదులు ఇవ్వడంతోనే అధికారుల బాధ్యత పూర్తవుతుందా? సమస్య పరిష్కారం ఎప్పుడు జరుగుతుంది? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో అధికారులు తప్పనిసరిగా పరిశీలించి, అర్హత ఉన్న సమస్యలకు సత్వర పరిష్కారం చూపేలా జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ చేయాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో పీజీఆర్ఎస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కోల్పోయే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. పీజీఆర్ఎస్ దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో ఏ మేరకు చర్యలు తీసుకుంటున్నారు? ఎన్ని సమస్యలు పరిష్కరించారు? ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? అనే అంశాలపై జిల్లా ఉన్నతాధికారులు సమీక్షించి, వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియజేయాలని ప్రజలు కోరుతున్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజునే ఉపాధ్యాయ దినోత్సవం: కె.భారతి

రాజంపేట (ప్రజాసీమ):




తన పుట్టినరోజును ప్రత్యేకంగా జరుపుకునే బదులు, ఆ రోజును 'ఉపాధ్యాయ దినోత్సవం' గా జరిపితే నేను ఎంతో గర్విస్తాను" అని చెప్పడంతో రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ కోరిక మేరకు1962 నుండి భారతదేశంలో ప్రతి ఏటా సెప్టెంబర్ 5ను ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఒక సాంప్ర దాయంగా మారిందనీ ప్రధానోపాధ్యా రాలు కె.భారతి వెల్లడించారు. రాజంపేట మండలం కొత్త బోయినపల్లి పి.యం. శ్రీ.ఎస్. జె.ఎస్. ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవం వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువుల పట్ల కృతజ్ఞతను చాటు కొంటూ గురువులకు ఆటల పోటీలు నిర్వహిం చారు. కేక్ కట్ చేసి,ఉపాధ్యాయులకు శుభాకాంక్షల కార్డులు, పూలు మరియు చిన్న చిన్న బహుమతులు అందజేశారు. సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. రాజంపేట మండల ఉత్తమ ఉపాధ్యాయులైన ఎంపికైన శేషగిరి కి అభినందనలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యం. ఓబులేసు, పి.జనార్ధన్, రాజయ్య, పి.శ్రీ రాములు, శివ ప్రసాద్ గౌడ్, ఎస్.ప్రభాక ర్రావు,విజయ భాస్కర్, అనిల్, యం.చెన్న కేశవులు,సువర్ణ సుందరి, అమరావతి, మధువాణి, ప్రణవి, డి.శ్రీనివాసులు ఆచారి, యం.సాయినాథ్, ప్రశాంత్, సి.ఆర్.పి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయ వృత్తిలో పురుం వెంకటరమణ సేవలు అమూల్యం

## - జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డుకి ఎంపిక

## - ప్రదానం చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా,జిల్లా కలెక్టర్

మదనపల్లె (ప్రజాసీమ) :

మదనపల్లి పట్టణంలోని వివేకానంద మునిసిపల్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న పురుం వెంకటరమణ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చారని,ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు ఎంపిక చేయగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మదనపల్లి పట్టణంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా,జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అవార్డును ఆయన ప్రదానం చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా నాయకులు మాట్లాడుతూ దాదాపు 15 సంవత్సరాలుగా ఇంగ్లీష్,సోషల్ స్టడీస్ సబ్జెక్టులను పదవ తరగతి విద్యార్థులకు భోధించి డివిజన్ స్థాయిలో అనేకసార్లు ప్రథమ స్థానంలో నిలిపి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి రెండుసార్లు పదోతరగతి ఫలితాల్లో పాఠశాలను మొదటి స్థానంలో నిలిపిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రాత్రి తొమ్మిది వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించి అదనంగా ఎన్.ఎం.ఎం.ఎస్ లో అటు రాష్ట్ర,జిల్లా స్థాయిలో అనేకసార్లు ఉత్తమ ఫలితాలు సాధించారని గుర్తుచేశారు. కరోనా సమయంలో దాతల సహకారంతో చనిపోయిన 23 మంది చేనేత కార్మిక కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందించడం,అలాగే వందల కుటుంబాలకు నిత్యావసరాలు అందజేసి దాతృత్వం చాటుకున్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తాను పని చేస్తున్న పాఠశాలలో మౌలిక వసతుల కోసం ప్రజా ప్రతినిధులతోనూ మరియు అధికారులుతోను సత్సంబంధాలు కలిగి ఉండి వారి సేవలు పాఠశాలకు ఉపయోగపడినట్లు కృషిచేసి అటు ఉపాధ్యాయులకు ఇటు చేనేత కార్మికులకు ఏ కష్టం వచ్చినా ముందుండి అండగా పురం వెంకటరమణ నిలుస్తున్నారన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం గర్వంగా ఉందని,భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ సుబ్రహ్మణ్యం,సమగ్ర శిక్ష ఏపిసి నున్నా అనురాధ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.





# రాజంపేటలో ఆకట్టుకున్న టీడీపీ 'డోర్ టు డోర్' కార్యక్రమం

**రాజంపేట (ప్రజాసీమ):**

రాజంపేట మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు ఆకుల వీధిలో శనివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 'డోర్ టు డోర్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరుపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రజలతో నేరుగా మాట్లాడి, ప్రభుత్వ పథకాల లబ్ధి అందుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు. ఒకవేళ అర్హులైన వారికి ఇంకా ఏవైనా సంక్షేమ పథకాలు అందకపోతే, తక్షణమే సంబంధిత ప్రభుత్వ అధికారులను కలిసి దరఖాస్తు చేసుకోవాలని అవగాహన కల్పించారు. సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డాక్టర్ డి. నవీన్ కుమార్, క్లస్టర్ ఇంచార్జీలు కొన్ని రెడ్డయ్య నాయుడు, షేక్ కరీం, 2వ వార్డు నాయకులు రాజా గారితో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు విశేషంగా పాల్గొన్నారు.



# మానవత ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

**- చైర్మన్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి**

**వేంపల్లె ప్రజాసీమ:**

గండి వీరాంజనేయ స్వామి దర్శనార్థం తరలి వచ్చిన భక్తులకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆ సంస్థ మండల శాఖ చైర్మన్ బండ్రెడ్డి చక్రపాణి రెడ్డి వెల్లడించారు. శ్రావణమాస నాల్గో శనివారం సందర్భంగా ఆ సంస్థ మండల శాఖ చైర్మన్ బండ్రెడ్డి చక్రపాణి రెడ్డి సొంత నిధులతో మానవత సంస్థ తరుపున వీరన్నగట్టుపల్లి క్రాస్ రోడ్డు వద్ద భక్తులకు అన్నదానం పంపిణీ చేశారు. మానవత కుటుంబ సభ్యులు పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గండి వీరాంజనేయ స్వామి దర్శనానికి విచ్చేసిన భక్తులకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరుపున ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మానవత కుటుంబ సభ్యులు డా.యోగీశ్వర్ బాబు, సుభాష్, డా.రంగయ్య, శివకుమార్, రంగారెడ్డి, డా.రాజారాం, గంగయ్య, రామమునిరెడ్డి, శ్రావణ్, గోపి తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ అధ్యాపకులకు సన్మానం

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంకితభావంతో పనిచేస్తూ విధ్యార్థుల ఉన్నతకి కృషి చేసిన ఉత్తమ అధ్యాపకులకు ఘనంగా సన్మానించారు. శనివారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకుడు ఎస్.నాగేంద్ర, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర లను శాలువ కప్పి, జ్ఞాపికను అందజేశారు. గురువు లేనిదే విద్యా లేదని, ఉత్తమ ఉపాధ్యాయుల సేవలు విధ్యార్థుల జీవితాల్లో మార్పు తెస్తాయని ప్రిన్సిపాల్ డా.ఉషశ్రీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు హరిత, రాజారెడ్డి, కుమార్ రాజా, జనార్ధన్, మసూద్, భాస్కర్, వినోద్, శ్రీను, విధ్యార్థులు పాల్గొన్నారు.



# 7న మదనపల్లెలో జిల్లా నిఘా,పర్యవేక్షణ కమిటీ సమావేశం

**- జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ,సాధికారత అధికారి దామోదర్ రెడ్డి వెల్లడి**

**మదనపల్లె (ప్రజాసీమ) :**



ఈనెల 7వ తేదీ సోమవారం మదనపల్లె కలెక్టరు వారి కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హాలు నందు సాయంత్రం 5.30 గంటలకు జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశమును (డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మీటింగ్) అన్నమయ్య జిల్లా కలెక్టరు వారి అధ్యక్షతన నిర్వహించబడునని జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ మరియు సాధికారత అధికారి దామోదర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కావున జిల్లాలోని జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటీ సభ్యులు (డీవీఎంసీ) మరియు సంబంధిత జిల్లా అధికారులు అందరూ తగిన సమాచార నివేదికలతో సదరు సమావేశానికి తప్పక హాజరు కావలసినదిగా ఆ ప్రకటనలో కోరారు.

# మంచి సమాజ నిర్మాణానికి విలువలతో కూడిన విద్య అవసరం

**- ఆదిత్య కళాశాలలో ప్రేరణాత్మక ప్రసంగం**

**- ముఖ్యఅతిథిగా హాజరైన స్వామి తురీయానంద సరస్వతి**

**మదనపల్లె (ప్రజాసీమ) :**

పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మదనపల్లెలో హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థుల ఇండక్షన్ ప్రోగ్రామ్‌లో భాగంగా శనివారం "ట్రాన్స్ఫార్మింగ్ ఇండియన్స్ టు ట్రాన్స్ఫార్మర్ ఇండియా - వాల్యూ బేస్డ్ ఎడ్యుకేషన్" అనే అంశంపై ప్రత్యేక ప్రేరణాత్మక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాని కి కె.ఈశ్వర రెడ్డి స్వాగత ప్రసంగం అందించారు.ముఖ్యఅతిథిగా స్వామి తురీయానంద సరస్వతి విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో విద్య అనేది కేవలం ఉద్యోగం లేదా వృత్తిని పొందేందుకు మాత్రమే కాకుండా మంచి వ్యక్తిత్వం మరియు ఉన్నతమైన విలువలను నిర్మించుకునే సాధనం కావాలని ఆయన పేర్కొన్నారు.సాంకేతిక పరిజ్ఞానంతోపాటు నిజాయితీ,క్రమశిక్షణ,బాధ్యత,ఆత్మవిశ్వాసం,మానవీయ విలువలు మరియు సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.వ్యక్తిలో సానుకూలమైన మార్పు వచ్చినప్పుడే కుటుంబం,సమాజం మరియు దేశంలో సుస్థిరమైన మార్పు సాధ్యమవుతుందని ఆయన వివరించారు.యువత తమ ప్రతిభను దేశ ప్రగతికి వినియోగిస్తూ,బాధ్యతాయుతమైన మరియు విలువలతో కూడిన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు,విద్యతోపాటు విలువలు మరియు బాధ్యతాయుతమైన జీవన విధానం యొక్క ప్రాధాన్యతను తెలియజేసింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.ఎస్.రామలింగారెడ్డి,ప్రిన్సిపాల్ డా.పి.రాయుడు,హెచ్ అండ్ ఎస్.విభాగాధిపతి డాక్టర్ టి.అమరనాథ రెడ్డి,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.






# రాష్ట్ర మంత్రులను కలిసిన మదనపల్లె టీడీపీ నేతలు

**మదనపల్లె (ప్రజాసీమ) :**





అన్నమయ్య జిల్లా రాయచోటిలో శనివారం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రజా చేరువ కార్యక్రమానికి మంత్రులు హాజరయ్యారు.ఇందులో భాగంగా రాష్ట్ర అతిథి గృహంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,జోనల్ కో-ఆర్డినేటర్ దామాచర్ల సత్య,జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తదితరులను రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు,రాష్ట్ర ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్ అండ్ రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్ తో కలిసి రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా మంత్రులు వీరిని ఆప్యాయంగా పలకరించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులను ప్రజలకు చేరువ చేయాలని సూచించారు.త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాగూర్ వలి (షో ఆఫ్ శీను),అయూబ్ భాష,పూస చంద్రమోహన్ రెడ్డి,బొమ్మిశెట్టి పురుషోత్తం,మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అనంతరం మంత్రులను శాలువాలతో ఘనంగా సత్కరించి,వారి సేవలను అభినందించారు.

# మాధురి విద్యాలయంలో ఘనంగా గురుపూజోత్సవం

**కాకినాడ జిల్లా (ప్రజాసీమ )**






గొల్లప్రోలు భారత మాజీ రాష్ట్రపతి,దేశప్రథమ ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి (ఉపాధ్యాయ దినోత్సవం) పురస్కరించుకుని శనివారం గొల్లప్రోలు పట్టణ పరిధిలోని మాధురి విద్యాలయంలో గురుపూజోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాన్ని మాధురి విద్యాసంస్థల అధినేత కడారి తమ్మయ్య నాయుడు, సీతాదేవి దంపతులు,విద్యాలయ డైరెక్టర్ అంజలి,ప్రిన్సిపాల్ పద్మావతి కలిసి సంయుక్తంగా ప్రారంభించారు.ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత కడారి తమ్మయ్య నాయుడు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత విశేషాలను,దేశానికి ఆయన చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనదని ఒక ఉత్తమ ఉపాధ్యాయుడు విద్యార్థుల భవిష్యత్తును ఏ విధంగా తీర్చిదిద్దుతారో చెప్పారు.దేశానికి అవసరమైన గొప్ప నాయకులను, డాక్టర్లను, ఇంజనీర్లను వివిధ రంగాల నిపుణులను తయారు చేసేది ఉపాధ్యాయులేనని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా విద్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయులందరినీ యాజమాన్యం ఘనంగా సత్కరించింది.తమ్మయ్య నాయుడు, సీతాదేవి దంపతులు ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి ప్రత్యేక బహుమతులతో వారిని గౌరవించారు.ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరునియోజకవర్గంలోని పుల్లంపేట మండలంలో శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థలో భారత మాజీ రాష్ట్రపతి, గొప్ప విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యాసంస్థ ఆవరణలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంస్థ కరస్పాండెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలు, విద్యారంగానికి ఆయన అందించిన సేవలను విద్యార్థులకు వివరించారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత గొప్పదని, ప్రతి విద్యార్థి గురువులు బోధించే పాఠాలను శ్రద్ధగా అభ్యసించి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించి సమాజానికి సేవ చేయడంతో పాటు తమ గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులను శాలువాలతో ఘనంగా సత్కరించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛాలు అందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# క్యాస్ట్ వారీగా ఓటర్ల జాబితాపై గ్రామసభలు నిర్వహణ

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

తిరుపతి జిల్లా పుల్లంపేట మండల పరిధిలోని పీవీజీ పల్లి, రామసముద్రం, అనంతయ్యగారిపల్లి గ్రామపంచాయతీలలో కులాల వారీ ఓటర్ల జాబితా పరిశీలన కోసం గ్రామసభలు నిర్వహించారు.గత పది రోజులుగా పంచాయతీ కార్యదర్శులు గ్రామాల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర కులాల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేశారు. గ్రామసభలో ఆ జాబితాను ప్రజలకు చదివి వినిపించి, కుల వివరాలు లేదా ఇతర సమాచారం తప్పుగా నమోదై ఉంటే వెంటనే తెలియజేసి సవరణలు చేయించుకోవాలని సూచించారు.ఓటర్ల జాబితా ఖచ్చితంగా ఉండేందుకు గ్రామస్థులు సహకరించాలని, అర్హులైన ప్రతి ఓటరు సరైన కుల వివరాలతో నమోదు కావాలని అధికారులు కోరారు. ఈ గ్రామసభలకు పరిశీలన అధికారిగా ఏవో శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కిరణ్, లక్ష్మి తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.






ప్రజాసీమ

# ఉర్దూ కళాశాల చైర్మన్ గా మహబూబ్ బాషా నియామకం

- శాలువతో ఘన సన్మానం

వేంపల్లె ప్రజాసీమ:

స్థానిక ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల చైర్మన్ గా మహబూబ్ బాషా ఏకగ్రీవంగా ఎన్నికై నియామకమైనట్లు ప్రిన్సిపాల్ ఎస్.రవి వెల్లడించారు. శనివారం ఆ కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధితో పాటు, విద్యార్థుల విద్యా అభివృద్ధికి పాటు పడాలని సూచించారు. అలాగే చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల చైర్మన్ గా తనను ఎన్నుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. కళాశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించేందుకు ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. నాణ్యమైన విద్యతో పాటు విధ్యార్థులకు అవసరమైన ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, మౌలిక సదుపాయాలు తదితర వాటిని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఉన్నత విద్య అభ్యసించేందుకు విధ్యార్థులు ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల్లో చేరేందుకు తల్లిదండ్రులు కూడా సహకారం అందించాలని కోరారు.



# కడప ఆర్టీసీ డిపో లో అధికారుల వేధింపులపై ఆవేదన

కడప సెప్టెంబర్ 5 :

కడప ఏపీఎస్ఆర్టీసీ డిపో లో అధికారులు తమను వివిధ రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని హైర్ బస్సుల యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళిత వర్గానికి చెందిన హైర్ బస్సు యజమానుల పట్ల వివక్ష చూపుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడున్నరేళ్లుగా బస్టాండ్ ఆవరణలోని ఖాళీ స్థలాన్ని హైర్ బస్సుల పార్కింగ్ కు వినియోగించు కుంటున్నామని పేర్కొన్నారు. జూలై 7, 8 తేదీల్లో ఏపీ 04 యూఏ 2913 నంబర్ గల హైర్ బస్సును ఆర్టీసీ ఆర్ఎం కార్యా లయం ప్రధాన రహదారిపై పార్కింగ్ చేసి ఉంచిన సమయంలో బస్సు ఇంజిన్, ఇతర భాగాల్లో మట్టి వేసినట్లు యజమాని దానం తెలిపారు. ఈ ఘటన వెనుక ఆర్టీసీ సిబ్బంది ప్రమేయం ఉందని ఆరోపిస్తూ, దీనిపై విచారణ చేపట్టిన న్యాయం చేయాలని హైర్ బస్సు యజమాని కోరారు.

# పుల్లంపేట ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలో నెలరోజుల పాటు విద్యుత్ అంతరాయం

పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:

పుల్లంపేట మండలంలోని ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అంతరాయంపై అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ పుల్లంపేట అసిస్టెంట్ ఇంజనీర్ కుమార్ చౌదరి సూచించారు. ఆర్‌డీఎస్-ఎస్ అభివృద్ధి పనులు సెప్టెంబర్ 6 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో, సుమారు ఒక నెల రోజుల పాటు పగటి సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ అంతరాయం అనంతంపల్లి, రెడ్డిపల్లి ఆర్ఎస్, రెడ్డిపల్లిపేట గ్రామాల విద్యుత్ వినియోగదారులను ప్రభావితం చేయనుందని పేర్కొన్నారు. అందువల్ల విద్యుత్‌పై ఆధారపడే గృహ, వ్యవసాయ, వ్యాపార అవసరాలకు సంబంధించిన పనులను ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని, విద్యుత్ శాఖకు సహకరించాలని వినియోగదారులను కోరారు.

# భాకరాపేట శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

సిద్ధవటం ప్రజాసీమ



సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానం నందు నాల్గవ శ్రావణ శనివారం సందర్భంగా ఆంజనేయ స్వామికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆకు పూజ కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ బృందంలో జ్యోతుల శ్రీనివాస్‌కు కీలక బాధ్యత

పిఠాపురం: (ప్రజాసీమ )



స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జనసేన పార్టీ చేపట్టిన ఎన్నికల సమన్వయ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గానికి చెందిన జ్యోతుల శ్రీనివాస్‌కు కీలక బాధ్యత లభించింది. కాకినాడ పార్లమెంట్ పరిధిలోని స్థానిక సంస్థల ఎన్నికల ాబజూజూశీతీ ుఖుఎ సభ్యుడిగా ఆయనను నియమించారు. జ్యోతుల శ్రీనివాస్ ప్రస్తుతం జనసేన పార్టీ గొల్లప్రోలు మండల అధ్యక్షులుగా కొనసాగుతూ, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరిస్తున్నారని పార్టీ నాయకులు తెలిపారు. ఆయనకు అప్పగించిన ఈ బాధ్యత పట్ల జనసేన శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని జ్యోతుల శ్రీనివాస్ తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. బాధ్యత పెరిగింది... బలం పెరిగింది... లక్ష్యం ఒక్కటే --- జనసేన విజయమే అంటూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు.

# ‘పాడా’ ఆధ్వర్యంలో నేడు భారీ జాబ్ మేళా

-నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం

-హాజరుకానున్న ప్రముఖ ప్రైవేట్ సంస్థలు

కాకినాడ జిల్లా (ప్రజాసీమ)

గొల్లప్రోలు పిఠాపురం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఆదివారం (06-09-2026) పిఠాపురంలో భారీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (పాడ) ప్రాజెక్ట్ డైరెక్టర్ శివరాం ప్రసాద్ తెలిపారు. ‘పాడా’ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సంబంధిత ప్రభుత్వ శాఖల సంయుక్త సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పిఠాపురంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఉదయం 9 గంటలకే ఈ జాబ్ మేళా ప్రారంభమవుతుందని అధికారులు వెల్లడించారు. ఈ ఎంపిక ప్రక్రియలో పలు ప్రముఖ ప్రైవేట్ సంస్థలు పాల్గొని వివిధ విభాగాల్లో ఉన్న ఖాళీలకు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన నిరుద్యోగ యువత ముందుగానే ఉద్యోగ అవకాశాలు, విద్యార్హతల పూర్తి వివరాలను ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని ప్రాజెక్ట్ డైరెక్టర్ సూచించారు. అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరయ్యే సమయంలో తమ విద్యార్హత ధ్రువపత్రాలు (సరిపడా జిరాక్స్ కాపీలు), అప్‌డేట్ చేసిన రెజ్యూమ్ (బయోడేటా), పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు ఇతర అవసరమైన గుర్తింపు పత్రాలతో తీసుకొని రావాలని స్పష్టం చేశారు. పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగులు ఈ సువర్ణావకాశాన్ని



సద్వినియోగం చేసుకుని పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిడి కోరారు.

# ఆపరేషన్ మొబీ ట్రాక్‌లో కడప పోలీసుల సరికొత్త రికార్డు

60 రోజుల్లో 531 పోయిన, దొంగిలించబడిన మొబైల్ ఫోన్ల రికవరీ.. ఇప్పటివరకు 7,018 ఫోన్లు స్వాధీనం

కడప జిల్లా ఎస్పీ నచ్చితే విశ్వనాథ్

కడప, సెప్టెంబర్ 5(ప్రజాసీమ):

సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ వైఎస్సార్ కడప జిల్లా పోలీసులు చేపట్టిన “ఆపరేషన్ మొబీ ట్రాక్” మరో కీలక విజయాన్ని సాధించింది. కేవలం 60 రోజుల వ్యవధిలో 531 పోయిన లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. జూలై 8 నుంచి సెప్టెంబర్ 4 వరకు చేపట్టిన ఈ ప్రత్యేక చర్యలో స్వాధీనం చేసుకున్న ఫోన్ల విలువ రూ.1.06 కోట్లు కాగా, వాటిని బాధితులకు తిరిగి అందజేశారు. ఈ తాజా రికవరీతో ఆపరేషన్ మొబీ ట్రాక్‌లో 10 దశల్లో ఇప్పటివరకు మొత్తం 7,018 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకోగా, వాటి మొత్తం విలువ రూ.13.73 కోట్లకు చేరుకుంది. కేంద్ర పరికరాల గుర్తింపు నమోదు పోర్టల్, మొబైల్ గుర్తింపు సంఖ్య ఆధారిత విశ్లేషణ, డిజిటల్ నేర పరిశోధన, నెట్‌వర్క్ అనుసరణ, సమాచార విశ్లేషణ వంటి ఆధునిక సాంకేతిక విధానాలను వినియోగిస్తూ పోయిన మొబైల్ ఫోన్లను గుర్తిస్తున్నామని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ తెలిపారు. మొబైల్ ఫోన్‌లో వ్యక్తిగత సమాచారం, ఫోటోలు, బ్యాంకింగ్ వివరాలు వంటి కీలక సమాచారం ఉంటుందని, ప్రజల ఆస్తితో పాటు డిజిటల్ భద్రతకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ పోయినా లేదా దొంగతనానికి గురైనా వెంటనే దానికి అనుసంధానమైన బ్యాంకు ఖాతాలు, సిమ్ కార్డును నిలిపివేయించి, యూపీఐ చెల్లింపు దరఖాస్తుల భద్రతను నిర్ధారించుకోవాలని పోలీసులు సూచించారు. గూగుల్ లేదా యాపిల్ ఖాతాలు, వాట్సాప్, ఈమెయిల్, సామాజిక మాధ్యమాల పాస్‌వర్డ్‌లను మార్చడంతో పాటు ఫోన్‌ను దూరం నుంచే లాక్ చేయాలని, అవసరమైతే అందులోని సమాచారాన్ని తొలగించాలని సూచించారు. కేంద్ర పరికరాల గుర్తింపు నమోదు పోర్టల్‌లో మొబైల్ గుర్తింపు సంఖ్యతో ఫిర్యాదు చేసి ఫోన్‌ను నిలిపివేయాలని తెలిపారు. రెండో చేతి మొబైల్ ఫోన్లు కొనుగోలు చేసేటప్పుడు అసలు బిల్లు, పెట్టె, విక్రయదారుడి గుర్తింపు వివరాలను పరిశీలించాలని సూచించారు. మొబైల్ ఫోన్ల రికవరీలో ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ఎ. మధు మల్లేశ్వర రెడ్డితో పాటు ఏఎస్ఐ సీఎస్‌కే ప్రసాద్ వర్మ, ఏఎస్ఐ సలవాడి మారుతిరావు, హెడ్ కానిస్టేబుల్ బి. గంగాధర్, కానిస్టేబుళ్లు కె.బి.వి. కృష్ణారెడ్డి, సి. సురేష్, ఎన్. చంద్రనారాయణ రెడ్డిలను ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె. ప్రకాష్ బాబు, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎన్. సుధాకర్, ఇన్‌స్పెక్టర్ టి. రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.







# ఉపాధ్యాయుల సేవలు అమూల్యం

రాజంపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ‘ఉత్తమ ఉపాధ్యాయ సన్మానం’

రాజంపేట (ప్రజాసీమ):

సమాజంలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా, అజ్ఞానులను జ్ఞానులుగా, దుర్మార్గులను సన్మార్గులుగా తీర్చిదిద్దే మహోన్నత శక్తి ఒక్క ఉపాధ్యాయుడికే ఉందని రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, ప్రముఖ విద్యాసంస్థల అధినేత జగన్ మోహన్ రాజు అన్నారు. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని, లయన్ డాక్టర్ దగ్గుపాటి నవీన్ కుమార్ ఆర్థిక సహకారంతో లయన్స్ క్లబ్ రాజంపేట ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల ఘన సన్మానోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ... సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని, వారి సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. అనంతరం లయన్స్ క్లబ్ ప్రతినిధులతో కలిసి పలువురు అధికారులను, ఉపాధ్యాయులను షాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ... సమాజానికి జ్ఞానాన్ని అందిస్తున్న గురువులను గౌరవించుకునే భాగ్యం తమ ఆధ్వర్యంలో కలగడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఆనందం వ్యక్తం చేశారు. సన్మానం పొందిన ప్రముఖులు: ఈ కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖాధికారి (ఇంఛార్జ్) ఎల్. నాగయ్య, మండల విద్యాశాఖాధికారి (వీజుూ) నారాయణ రావులతో పాటు అధ్యాపకులు



నందగోపాల్, చంద్రశేఖర్, హేమలత, శివశంకర్ రాజు, శ్రీదేవి, పార్థసారథి, శశికళలను లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తరిగోపుల లక్ష్మీనారాయణ, కార్యదర్శి లక్ష్మీపురం వెంకటసుబ్బయ్య, మాజీ అధ్యక్షులు సయ్యద్ నాసరుద్దీన్, గీతాంజలి వెంకటరమణ, గండికోట గుల్జార్ భాషా, షేక్ అబ్దుల్లా, వెంకట సుబ్బయ్య, విజయ్ కుమార్ రాజు, పలుకూరు వెంకటరమణ తదితర సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గురువులను గౌరవించుకోవడం భారతీయ సంస్కృతి నిదర్శనం

- ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ ప్రశంసలు

- శ్రీ విద్యా వికాస్ ఆధ్వర్యంలో అట్టహాసంగా గురుపూజోత్సవం

మదనపల్లె (ప్రజాసీమ) :

నవ సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర అద్వితీయమని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ విద్యా వికాస్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం చేనేత నగర్ నందు గల కేఎన్ఆర్ ఫంక్షన్ హాలులో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు డీన్ ఆఫ్ బాలాజీ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ కె.వెంకటరమణ, న్యూ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ కరస్పాండెంట్ రామకృష్ణా రెడ్డి, విద్యోదయ హైస్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస రావు, సెవెన్ హిల్స్ హైస్కూల్ కరస్పాండెంట్ రఘునాథరెడ్డి, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ రామమూర్తి, శక్తి టీం శశికళ, ఆటోమోటివ్ టెక్నాలజీ లీడర్ జి.సుమన్ కుమార్, మణికంఠ తదితరులు హాజరయ్యారు. ముందుగా అతిథులకు కళాశాల కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ ఇగ్రి శివశంకర్, డైరెక్టర్ రెడ్డెప్ప నాయుడులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మానవ జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైందన్నారు. విద్యార్థులు అధ్యాపకులు చెప్పే పాఠాలను చక్కగా అవగాహన చేసుకుని, తల్లిదండ్రులు సూచనలు పాటించాలన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అధ్యాపకులు అహర్నిశలు శ్రమిస్తున్నారని ప్రశంసించారు. అదేవిధంగా క్రమశిక్షణ, పట్టుదలతో చదివి విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. శ్రీ విద్యా వికాస్ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వారిని అన్నిరంగాల్లో ప్రోత్సహించడం అభినందనీయమని కొనియాడారు. ఇందులో భాగంగా గురువులను అతిథులు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ శివశంకర్ మాట్లాడుతూ గురువులను గౌరవించుకోవడం భారతదేశ సంస్కృతికి నిదర్శనమన్నారు. గతంలో ఏకలవ్యుడు ప్రదర్శించిన గురుభక్తి నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు సమన్వయంతో ముందుకు సాగినప్పుడే అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చునన్నారు. తమ ఆహ్వానం మేరకు గురుపూజోత్సవ కార్యక్రమానికి హాజరైన అతిథులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.







ప్రజాసీమ



# మంచిగా ఉందామన్నా బతకనివ్వడం లేదు

సాధారణ డిస్ట్రిబ్యూటర్‌గా కెరీర్ ప్రారంభించి.. నిర్మాతగా మారి ప్రస్తుతం టాలీవుడ్‌తో పాటు భారతీయ సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు దిల్‌రాజు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై 60కి పైగా సినిమాలు చేయడంతో పాటు ఎందరో హీరోలను, హీరోయిన్లను, దర్శకులను, ఇతర టెక్నీషియన్లను వెండితెరకు పరిచయం చేశారు రాజుగారు. దిల్‌రాజు బ్యానర్ నుంచి సినిమా వస్తుందంటే ఖచ్చితంగా దానిలో విశేషం ఉంటుందని ప్రేక్షకులు నమ్ముతారంటే చిత్ర పరిశ్రమపై ఆయన ఎలాంటి ముద్రవేశారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తెలుగు చిత్ర పరిశ్రమను శాసించే వ్యక్తుల్లో ఒకరిగా.. నైజాం కింగ్‌గా అభిమానులను దిల్‌రాజును పిలుచుకుంటారు. ఆయన మాటలు, చేతలు ఖచ్చితంగా ఇండస్ట్రీపై తీవ్ర ప్రభావం చూపుతాయి. దిల్‌రాజు ఓ ప్రాజెక్ట్ డీల్ చేస్తున్నారంటే ఖచ్చితంగా ఎన్నో లెక్కలు వేసుకుంటారని, ఆయన జడ్జ్‌మెంట్ తప్పదని ఇండస్ట్రీ జనాల నమ్మకం. ఒక సినిమా రష్ చూసి అది ఎన్ని రోజులు ఆడుతుంది? ఎంత వసూలు చేస్తుంది? అనేది లెక్కలతో సహా చెప్పగల మేధావి దిల్‌రాజు. గత కొన్నేళ్ల వరకు ఆయన పట్టిందల్లా బంగారం అన్నట్లుగా సాగింది. స్టార్స్‌తో సినిమాలు తీసినా.. కొత్త వారిని పరిచయం చేసినా భారీ వసూళ్లతో బ్రాండ్ సొంతం చేసుకున్నారు దిల్‌రాజు. అయితే కొద్దికాలంగా రాజుగారి లెక్కలు తప్పుతున్నాయి. సినిమాల నిర్మాణంతో పాటు డిస్ట్రిబ్యూషన్ పరంగానూ భారీ నష్టాలు మూటకట్టుకుంటున్నారు. ఇటీవల టాక్సిక్ మూవీ ఆంధ్రా- నైజాం రైట్స్‌ని ఏకంగా 100 కోట్లకు పైగా వెచ్చించి సొంతం చేసుకున్నారు దిల్‌రాజు. యశ్ నటించిన ఈ సినిమా తొలిరోజు నుంచే డివైడ్ టాక్ తెచ్చుకుంది. సినిమాలు, డిస్ట్రిబ్యూషన్ మాత్రమే కాదు.. తన సామ్రాజ్యంగా చెప్పుకునే నైజాంలోకి బడా నిర్మాతలు అడుగుపెట్టడంతో ఆయన కోట బీటలు వారుతోంది. ఎంతమంది వచ్చినా తన మార్క్ చూపిస్తూ, ఎన్ని కష్టాలు ఎదురైనా తట్టుకుని నిలబడుతున్నారు దిల్‌రాజు. ఈ జనరేషన్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా ఘనత సాధించిన ఆయన.. గత కొంతకాలంగా ఇండస్ట్రీలో తీరుతెన్నులు... పెరిగిన ప్రొడక్షన్ ఖర్చులు తదితర అంశాలపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఓ సినిమా ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన దిల్‌రాజు షాకింగ్ కామెంట్స్ చేశారు. కోర్ట్ మూవీతో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న కొత్త కుర్రాడు హర్ష్ రోషన్ నటించిన లేటెస్ట్ మూవీ తెల్ల కాగితం. నక్షత్ర హీరోయిన్‌గా నటిస్తున్నారు. దీపక్, అజయ్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తుండగా.. రమేశ్ బండ్రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. అరుణాచల క్రియేషన్స్ బ్యానర్‌పై కృష్ణ కొమ్మాలపాటి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నందు సవరిగాన కథ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించారు. విజయ్ బుల్గాని సంగీత దర్శకత్వం వహించగా.. కేవీ గుహన్ సినిమాటోగ్రాఫర్‌గా, కార్తీక శ్రీనివాస్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తించారు. త్వరలోనే తెల్ల కాగితం మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌ను సెప్టెంబర్ 5వ తేదీన హైదరాబాద్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దిల్‌రాజ్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మీ జీవితం తెల్లకాగితం అయితే అందులో ఎర్ర మచ్చ ఏంటీ అని యాంకర్ స్రవంతి అడగ్గా.. దానికి దిల్‌రాజు స్పందించారు. ఎవరి జీవితంలోనూ తెల్ల కాగితం ఉండదు, జీవితంలో తెలిసి తెలియక అందరూ తప్పులు చేస్తుంటారు. తెల్ల కాగితం మీద ఎర్ర మచ్చ పడితే ఎలా ఉంటుందనేది ఈ సినిమా కథ. ఇప్పుడున్న సొసైటీలో మంచిగా ఉందామన్నా బతకనివ్వడం లేదు.. కాబట్టి వాళ్ల కోసమైనా మనం చెడుగా ఉండాల్సిందే. తెల్ల కాగితం టైటిల్‌కు ఇన్నోసెంట్ లవ్ అనే క్యాప్షన్ పెట్టమని చెప్పాను. ఈ స్టోరీ విన్నప్పుడు కొత్త బంగారం లోకం అనే సినిమాను 18 ఏళ్ల క్రితం తీసినప్పుడు ఎలా ఫీలయ్యానో అలాగే అనిపించింది. 2000వ సంవత్సరంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా ఈ తెల్ల కాగితం సినిమాను తీశారు. ఈ సినిమా మంచి హిట్ అవుతుందని ఆకాంక్షిస్తున్నా. ఈ సినిమాను చూశి ఈ తరం తమ జీవితంలో ఎర్ర మచ్చ పడకుండా జాగ్రత్త పడాలనేది ఈ కథ. మా కృష్ణతో నాది 20 ఏళ్ల జర్నీ.. ఎప్పుడూ ఏమీ అడగడు, అడిగినప్పుడు అండగా నిలబడాలి కదా? అని దిల్‌రాజు వ్యాఖ్యానించారు. ప్రస్తుతం దిల్‌రాజు వ్యాఖ్యలు చిత్ర పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారాయి.

# 'డెలులు' సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి




ప్రస్తుతం యువతలో బాగా ట్రెండ్ అవుతున్న 'డెలులు' అనే పదమే టైటిల్‌గా తెరకెక్కుతున్న చిత్రం 'డెలులు'. క్రియేటివ్ లాంచ్‌ప్యాడ్ బ్యానర్‌పై సంకీర్త్ కొండ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రీతం కస్తూరి దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ రాజ్‌కుమార్ కథ, అదనపు సంభాషణలు అందించగా.. రెష్మిత్ ఎస్. కౌశిక స్క్రీన్‌ప్లే, సంభాషణలు రాశారు. టైటిల్ నుంచే విభిన్నంగా అనిపిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. యువతరం నటీనటులతో తెరకెక్కుతున్న 'డెలులు' మూవీ టీజర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఒక నిమిషం 32 సెకండ్ల నిడివి ఉన్న ఈ టీజర్.. 'బ్రేకప్ దేవా' అనే డైలాగ్‌తో ప్రారంభమవుతుంది. ఆ తర్వాత వచ్చే సన్నివేశాలు, పాత్రల మధ్య జరిగే సరదా సంభాషణలు టీజర్‌కు మంచి ఫన్ టచ్‌ను తీసుకొచ్చాయి. టీజర్‌లోని పలు డైలాగ్స్ ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. 'ఆడదానివైన నువ్వు.. చీప్‌గా ఓ మగాడి కోసం మారతావా అంటావా.. సెల్ఫ్ రెస్పెక్ట్ లేదా నీకు', 'నువేమైనా ఫాదర్ ఆఫ్ ఇండియానా?', 'నువ్వు అత్తాపూర్‌కు రారా.. నీళ్ల ట్యాంకర్ దగ్గర ఆడోళ్లతో కొట్టిస్తా', 'కుక్కకు పుట్టినవా నువ్వు' వంటి డైలాగ్స్ టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి. ఈ డైలాగ్స్, కామెడీ సన్నివేశాలు సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ముఖ్యంగా ఓ ఇంటి నేపథ్యంలో చోటుచేసుకునే సరదా సంఘటనలు, పాత్రల మధ్య కెమిస్ట్రీ టీజర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. కామెడీతో పాటు కుటుంబ ప్రేక్షకులను అలరించే అంశాలకు కూడా సినిమాలో ప్రాధాన్యత ఇచ్చినట్లు టీజర్ చూస్తే అర్థమవుతోంది. మొత్తంగా టీజర్ ఆద్యంతం వినోదాత్మకంగా సాగుతూ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించేలా ఉంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్‌కు మంచి స్పందన రాగా.. తాజాగా వచ్చిన టీజర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. సాంకేతికంగా కూడా 'డెలులు'కు మంచి బృందం పనిచేస్తోంది. జై రాజ్ నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. హరికృష్ణ కురపాటి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆది చెబ్రోలు సంగీతం అందిస్తున్నారు. టీజర్‌లో సంగీతం కూడా సన్నివేశాలకు తగ్గట్టుగా ఆకట్టుకుంటోంది. ఈ చిత్రంలో విజయ్ రాజ్‌కుమార్, వేణి రావు, అఖిల్ జాక్సన్, సాయి ప్రసన్న, శ్రీ రామ మండవ, అభినయ్ తుల తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. యువతను టార్గెట్ చేసే ఫన్, కామెడీ, ఎంటర్‌టైన్‌మెంట్ అంశాలతో 'డెలులు' చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. టీజర్‌కు వస్తున్న స్పందనతో 'డెలులు' సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది. విభిన్నమైన టైటిల్, కామెడీతో కూడిన కథనం, ఫన్ ఎలిమెంట్స్ సినిమాకు ప్లస్‌గా మారే అవకాశముంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా హీరో మాట్లాడుతూ.. నా సినిమాలో దమ్ము లేకుంటే విమ్ముకొని నిలబడ్డా ఎవ్వడూ చూడడు.. కాంట్రవర్సీలతో కాదు కంటెంట్ తో వస్తున్నాం. కేవలం కంటెంట్ బలంతోనే మా సినిమా నిలబడుతుంది కానీ ప్రమోషన్స్ లో ఎలాంటి కాంట్రవర్సీలకు పోయే ప్రసక్తే లేదు అని అన్నారు.

# 200 కోట్ల క్లబ్‌లో రవితేజ 'ఇరుముడి'

మాస్ మహరాజ్ రవితేజ హీరోగా నటించిన తాజా చిత్రం 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది. ఈ చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఫలితంగా ఈ చిత్రం రూ.200 కోట్ల వసూళ్లను రాబట్టినట్టు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. అయితే, ఈ చిత్రం ఇంతటి భారీ విజయానికి గల కారణాలను పరిశీలిస్తే, ఎక్కువగా మాస్ యాంగిల్‌లో కనిపించే రవితేజ ఇందులో భిన్నమైన పాత్రలో కనిపించారు. సాధారణ మధ్యతరగతి తండ్రి (త్రినాథ్)గా కనిపించారు. కూతురి ప్రేమకోసం పరితపించే తండ్రిగా భావోద్వేగభరితమైన నటనతో ఆకట్టుకున్నారు. ఆయన అభినయం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తెలుగు ప్రజలకు, ముఖ్యంగా అయ్యప్ప స్వామి భక్తులకు బాగా తెలిసిన ఇరుముడి దీక్ష గురించి ఈ సినిమాలో చూపించారు. ఈ అంశం ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయింది. తన ప్రాణమైన కూతురు మణెమ్మ (బేబీ నక్షత్ర) కోసం రవితేజ 41 రోజుల అయ్యప్ప దీక్షను స్వీకరిస్తారు. ఆ దీక్ష ఆయన జీవితాన్ని ఎలా మార్చిందనేది కథలో కీలకమైన అంశం. ఈ రెండు అంశాలకు తోడు సెంటిమెంట్‌తో పాటు ఊహించని మలుపులు, క్లైమాక్స్ ట్విస్ట్ ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేశాయి. ఇది కూడా సినిమా విజయానికి ఓ కారణంగా చెప్పొచ్చు. అలాగే, ఓ తండ్రిగా తన కూతురిపై ప్రేమ చూపించడమే కాదు, సమాజంలో అమ్మాయిలకు జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా హీరో పోరాటం చేయడం కూడా ప్రేక్షకులను కదిలించింది.ఇతపోతే, చివరగా తెలుగు ప్రజలకు బాగా సుపరిచితమైన 'మల్లెపూల పల్లకి' పాటను ఈ సినిమాలో చూపించడం ప్లస్ పాయింట్. అభిమానులు ఆ పాటకు థియేటర్లలో భజనలు చేశారు. 'యాలాలో.. యాలాలో', 'కార్తీకమాసం' పాటలూ ఆకట్టుకున్నాయి. ఇలా అన్ని అంశాలు కలిసిరావడంతో ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ మూవీగా నిలిచింది.




# 'ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్' ట్రైలర్ రిలీజ్




'బేబీ' మూవీ సక్సెస్ తర్వాత ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా రాబోతున్న కొత్త సినిమా 'ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్'. ఈ యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ కి ఆదిత్య హాసన్ దర్శకత్వం వహిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై ఎస్. నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 11న ఈ మూవీ రిలీజ్ కానున్న నేపథ్యంలో తాజాగా చిత్ర ట్రైలర్ రిలీజ్ చేసి సినిమాపై అంచనాలు పెంచారు.




# తమన్నాకి ఆ హీరో ప్రపోజ్ చేసాడా?



మిల్కీబ్యూటీ తమన్నా భాటియా ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకెళ్తున్నారు. ప్రధానంగా తన ఫోకస్‌ను హిందీ చిత్ర పరిశ్రమపైనే పెట్టారు. ఐటెం సాంగ్స్‌తో పాటు హీరోయిన్‌గానూ ఆమెకు అవకాశాలు క్యూకడుతున్నాయి. విజయ్ వర్మతో బ్రేకప్ తర్వాత కెరీర్, వ్యాపారాలపై సరికొత్త ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇదిలాఉండగా ఓ స్టార్ హీరో వేదిక మీదే తమన్నాకు ప్రపోజ్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. లస్ట్ స్టోరీస్ 2 సమయంలో తన సహనటుడు విజయ్ వర్మతో తమన్నాకి ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఇద్దరూ కొన్నాళ్లు సీక్రెట్‌గా డేటింగ్ చేశారు. సినిమా ఫంక్షన్లు, ఈవెంట్స్, విహారయాత్రలతో తమన్నా - విజయ్ హల్‌చల్ చేశారు. కానీ ఎక్కడా కూడా తమ బంధాన్ని బయటపెట్టలేదు. ఆ తర్వాత నెమ్మదిగా ఇద్దరూ ఓపెన్ అయ్యారు. రేపో మాపో పెళ్లి అనుకుంటుండగా తమన్నా - విజయ్ వర్మలు అనూహ్యంగా విడిపోయారు. వీరి మధ్య బ్రేకప్‌కు దారి తీసిన కారణాలు ఏంటన్నది మాత్రం తెలియరాలేదు. కెరీర్‌లో నిలదొక్కుకోవాలని విజయ్ వర్మ.. పెళ్లి చేసుకుని జీవితంలో స్థిరపడాలని తమన్నా నిర్ణయించుకోవడమే ఇందుకు ప్రధాన కారణంగా బాలీవుడ్ మీడియా కోడై కూసింది. బ్రేకప్ తర్వాత తమన్నా- విజయ్‌లు వారి జీవితాల్లో బిజీ అయ్యారు. సినిమాలు, షూటింగ్స్, బిజినెస్ ఇతర వ్యవహారాల్లో తలమునకలయ్యారు. ఈ బాధ నుంచి బయటకు రావడానికి సినిమాలను పెంచారు తమన్నా. అలాగే ఇప్పటి వరకు గ్లామరస్ రోల్స్ చేసిన నో కిస్ రూల్‌ను పక్కాగా ఫాలో అయిన ఈ ముద్దుగుమ్మ.. ఈ నిబంధనను కూడా పక్కనపెట్టారు. ఇంటిమేట్ సీన్స్, బెడ్ సీన్స్‌లో నటించేందుకు ఎలాంటి అభ్యంతరం లేదన్నట్లుగా సంకేతాలు ఇచ్చారు. దీనికి తగినట్లుగానే రాగిణి ఎంఎంస్ 3 వంటి బోల్డ్ సినిమాలో నటించేందుకు అగ్రిమెంట్ మీద సంతకం చేసింది. ప్రస్తుతం తమిళంలో పురుషన్, హిందీలో వీవాన్ ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్, వీ శాంతారామ్ బయోపిక్, రోహిత్ శెట్టి, జగన్ శక్తిలు తెరకెక్కించనున్న సినిమాలలో తమన్నా నటిస్తున్నారు. ఇవి కాకుండా మరిన్ని ప్రాజెక్ట్‌లు చర్చల దశలో ఉన్నాయి. అన్నింటిలోకి సిద్ధార్థ్ మల్హోత్రా సరసన నటిస్తోన్న వీవాన్ ఫోర్స్ ది ఫారెస్ట్ ముందు రిలీజయ్యే అవకాశం ఉంది. తాజాగా కృష్ణాష్టమిని పురస్కరించుకుని ఈ సినిమాలోని సమఝోనా అనే పాటను విడుదల చేశారు. ఈ సాంగ్ లాంచ్ కార్యక్రమం శుక్రవారం ముంబైలో జరిగింది. ఈ సందర్భంగా సిద్ధార్థ్- తమన్నాల కెమిస్ట్రీ అదిరిపోయింది. సమజోనా పాటను పాడుతూ.. మోకాళ్లపై కూర్చొని తమన్నాకు ప్రపోజ్ చేస్తున్నట్లుగా సిద్ధార్థ్ ఉండగా.. మిల్కీబ్యూటీ చిరునవ్వులు చిందిస్తూ సిగ్గుపడింది. అలాగే షూటింగ్ సమయంలో జరిగిన కొన్ని సంఘటనలను సిద్ధార్థ్ పంచుకున్నారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: